# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
ప్రతీ క్షణం.. ప్రజల పక్షం



రిపోర్టర్లు కావలెను
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 313 | హైదరాబాద్ | మంగళవారం | 29-04-2025 | పేజీలు: 08 | వెల 4/-


# ఖజానా ఖాళీ చేసి మాపై నిందలా..?

రాహుల్ గాంధీకి నాకు మంచి మైత్రి ఉంది

ఇది ఎవరో నమ్మాల్సిన అవసరం లేదు

రాహుల్ గాంధీకి.. నాకు తెలిస్తే చాలు..



**హైదరాబాద్ ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**

బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిన్న వరంగల్ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ భారీ సభ నిర్వహించారు. ఈ సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాల్గొని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకే (కే.కేశవరావు) దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. పార్టీ హైకమాండ్‌కు

..మిగతా 2లో

ఓపికగా ఉండండి లేదంటే..
పార్టీ నేతలకు రేవంత్ వార్నింగ్..
నన్ను నమ్ముకున్న వాళ్లని ఎప్పుడూ మర్చిపోను

- అద్దంకి దయాకర్ నన్ను నమ్ముకున్నాడు
- దయాకర్‌కు ఎమ్మెల్సీ వచ్చింది
- ఓపికతో ఉంటే నాకూ బాధ్యత ఉంటుంది
- సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

2

## లారీల మాయాజాలంలో అన్నదాత అగచాట్లు..!

లారీలు లేక ధరించని ధాన్యం.. రైతుల గుండెల్లో ఆందోళన

కృత్రిమ కొరత కుట్ర..

నల్లమట్టి, ఇసుక వ్యాపారాలకే లారీలు

పంట మట్టిపాలుకాక ముందు అధికారులు స్పందిస్తారా..?

2



## పహల్గామ్ ఉగ్రదాడితో భారత్ పాక్ మధ్య ఉద్రిక్తత

పాక్‌తో పాటు బంగ్లాదేశ్‌పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్..

పాకిస్తాన్ ఆంక్షలు విధిస్తున్న భారత ప్రభుత్వం..

బంగ్లాదేశ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈశాన్య ప్రజల డిమాండ్..

గంగా జలాల ఒప్పందాన్ని రద్దు చేయాలని అస్సాం సీఎం వినతి.



2

## నేను అక్కడ ఉండుంటే.. బట్టలు ఉడదీసి కొట్టేవాణ్ని

అధికారులపై పెద్ది సుదర్శన్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు

బీఆర్ఎస్ సభకు వచ్చే వాహనాలను అడ్డుకున్నారని ఆగ్రహం

పోలీసులపై రాజకీయ పార్టీకి సహకరించారని తీవ్ర ఆరోపణలు



2

## ప్రభుత్వానికి ఇచ్చిన టైం అయిపోయింది

ఇకపై ప్రతి అంశం పై వెంటాడుతాం

సర్కారు అరాచకాలను ఎండగడతాం



2



2

## కెసిఆర్ మాటలన్నీ అబద్ధాలే

కెసిఆర్ మళ్ళీ మీ గవర్నమెంట్ వస్తదనేది మర్చిపోండి

కెసిఆర్ పై రాజా సింగ్ సంచలన వ్యాఖ్యలు

## టైమ్, డేట్ ఫిక్స్ చేయండి.. ఎక్కడికి రమ్మన్నా వస్తా..

కేసీఆర్‌కి టీపీసీసీ అధ్యక్షుడు సవాల్!

బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధం

టైం వేదిక మీరే డిసైడ్ చేయండి..

చర్చకు ఎక్కడికి రమ్మన వస్తా?

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు



2

## పిల్లల దత్తత ప్రక్రియను వేగవంతం చేయాలి

అంగన్వాడీల్లో హాజరు మరో 30శాతం పెంచాలి

అంగన్‌వాడీల ద్వారా కిషోర బాలికలకు చిక్కీలు, చిరుధాన్యాల పట్టీలు

అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క



2

## రేవంత్‌రెడ్డికి కేసీఆర్ వెన్నంటి ఉన్నారు..

కేసీఆర్, రేవంత్‌రెడ్డిపై సంచలన ఆరోపణలు

రేవంత్‌రెడ్డికి కేసీఆర్ వెన్నంటి ఉన్నారు

ప్రభుత్వానికి కేసీఆర్ సపోర్ట్ చేస్తున్నారు

బీజేఎల్పీ నేత సంచలన వ్యాఖ్యలు..



2

ప్రజాక్షేత్రం
తెలుగు దినపత్రిక
29.04.2025
మంగళవారం | హైదరాబాద్

## నేను అక్కడ ఉండుంటే.. బట్టలు ఉడదీసి కొట్టేవాణ్ని

- అధికారులపై పెద్ది సుదర్శన్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ సభకు వచ్చే వాహనాలను అడ్డుకున్నారని ఆగ్రహం
- పోలీసులపై రాజకీయ పార్టీకి సహకరించారని తీవ్ర ఆరోపణలు

**హైదరాబాద్ ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**

హన్మకొండ జిల్లా అధికారులపై నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. నిన్న బీఆర్ఎస్ సభకు వచ్చే వాహనాలను అడ్డుకున్న ఆర్టీవో అధికారులు తీరు సిగ్గు మాలిన చర్య అని ఆయన ఆరోపించారు. నా లాంటి వాడు అక్కడ ఉంటే బట్టలు ఉడా తీసి కొట్టే వాణ్ని అని ఆయన వ్యాఖ్యానించారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రవర్తించారని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. అధికార పార్టీ ఎమ్మెల్యే లకు తొత్తు లాగా పోలీసులు వ్యవహరించారని ఆయన మండిపడ్డారు, ప్రజలను కావాలనే భారీకేట్లు పెట్టి అడ్డుకున్నారని, నిన్న బీఆర్ఎస్ సభ వద్ద పోలీసులు అసలు డ్యూటీనే చేయలేదన్నారు పెద్ది సుదర్శన్ రెడ్డి. బీఆర్ఎస్ పార్టీ సభకు సహకరిస్తామని చెప్పి పోలీసులు మా దగ్గర డబ్బులు తీసుకున్నారని, ఒక రాజకీయ పార్టీ నుండి మొట్టమొదటిసారిగా డబ్బులు తీసుకున్న చరిత్ర పోలీసులకే దక్కుతుందని తీవ్రంగా ఆరోపించారు. పోలీసులు కుట్రపూరితంగా సభను చెడగొట్టే ప్రయత్నం చేశారని ఆయన మండిపడ్డారు.

## ఖజానా ఖాళీ చేసి మాపై నిందలా..?

**మొదటిపేజి తరువాయి**

సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు.

తాను సీఎం అయిన రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిపోయిందని ఆరోపించారు. ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న అనర్థాలకు కేసీఆర్ బాధ్యత వహించాలని, రాష్ట్ర ఖజానాను లూటీ చేసింది కేసీఆర్ ని ఆయన మండిపడ్డారు. ఆయన స్పీచ్ అంతా అక్కసుతో నిండి ఉందని విమర్శించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు.

ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కేటీఆర్, హరీష్ రావులను చిన్నపిల్లలుగా పేర్కొన్న వ్యాఖ్యలు కూడా కేసీఆర్ తీరుని ప్రతిబింబిస్తున్నాయని చెప్పారు.

నాకు రాహుల్ గాంధీతో మంచి మైత్రి ఉందని, ఇది ఎవరు నమ్మినా, నమ్మకపోయినా నాకు పరవా లేదన్నారు. రాహుల్ గాంధీకి.. నాకు తెలిస్తే చాలు.. బయట ఎవరేం అనుకుంటున్నారు అనేది నాకు అనవసరమని రేవంత్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఇతర రాష్ట్రాల్లో అమలు చేయలేకపోయిన విషయాన్ని గుర్తు చేశారు.

కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు.

## "ఓపికగా ఉండండి లేదంటే.." పార్టీ నేతలకు రేవంత్ వార్నింగ్..

- నన్ను నమ్ముకున్న వాళ్లని ఎప్పుడూ మర్చిపోను
- అద్దంకి దయాకర్ నన్ను నమ్ముకున్నాడు
- దయాకర్‌కు ఎమ్మెల్సీ వచ్చింది
- ఓపికతో ఉంటే నాకూ బాధ్యత ఉంటుంది
- సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు



పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి హెచ్చరించారు. అనంతరం సీఎం మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. పలువురు నాయకులను ఉద్దేశించి హెచ్చరించినట్లు తెలుస్తోంది. తనని నమ్ముకున్న వాళ్లని తాను ఎప్పుడూ మర్చిపోనని సీఎం రేవంత్ అన్నారు. తనని నమ్ముకున్న వాళ్లతో అద్దంకి దయాకర్ ఉన్నారని.. దయాకర్‌కు ఎమ్మెల్సీ వచ్చిందన్నారు. ఓపికతో ఉంటే నాకూ బాధ్యత ఉంటుంది.. కాదు అని నా వెంట ఉండి.. బయటకు వెళ్లి ఎవరైనా విమర్శలు చేస్తే.. తనపై భారం ఉండదన్నారు రేవంత్.. చెల్లుకు చెల్లు అయినట్లు ఫీలవుతానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలని..

ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయని... ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని హెచ్చరించారు. అలాగే.. మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై సీఎం.. జానారెడ్డితో భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కేకేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు.

## పిల్లల దత్తత ప్రక్రియను వేగవంతం చేయాలి

- అంగన్వాడీల్లో హాజరు మరో 30శాతం పెంచాలి
- అంగన్‌వాడీల ద్వారా కిషోర బాలికలకు చిక్కీలు, చిరుధాన్యాల పట్టీలు
- అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్ ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**

మహిళా శిశు సంక్షేమ శాఖలోని అన్ని విభాగాలు నిర్దిష్ట గడువును నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. చివరి నిమిషంలో నిర్ణయాలు తీసుకోవడం వల్ల శాఖకు కేటాయించిన బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని చెప్పారు. అందువల్ల ఎప్పటికప్పుడు బడ్జెట్‌ను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకోసారి పూర్తిస్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తాం. ఈ ఏడాది నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తిచేసే దిశలో పనిచేయాలి. ఆరేండ్లలోపు చిన్నారులంతా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండేలా చూడాలి. ఈ ఏడాది అంగన్‌వాడీల్లో హాజరు శాతం పెరగాలి. పిల్లల హాజరును మరో 30 శాతం పెంచేలా పెట్టుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి. తద్వారా చిన్నారుల్లో పోషకార లోపాన్ని నివారించవచ్చు. పిల్లల దత్తత ప్రక్రియను వేగవంతం చేయాలి. దత్తత ఇచ్చేలోపు, పిల్లల సంరక్షణ బాధ్యతను స్వీకరించేందుకు ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలి. ఆ చిన్నారుల సంరక్షణ బాధ్యతలు చూసుకునే వారికి ఆర్థిక చేయూతనిచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. దివ్యాంగులకు అత్యవసరమైన సర్జరీలను ప్రభుత్వమే చేయిస్తుంది. అనుగుణంగా దివ్యాంగులను గుర్తించి అధికారులు సర్జరీ ఏర్పాట్లు చేయాలి. రాజీవ్ యువ వికాస పథకంలో దివ్యాంగులకు 5 శాతం కేటాయిస్తున్నాం. ఈ అవకాశాన్ని వారు వినియోగించుకోవాలి. కుటుంబంలో దివ్యాంగులుంటే వారి పేరు మీదే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే అంశం పరిశీలనలో ఉంది. అంగన్‌వాడీలకు సరఫరా అయ్యే ఆహార నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు, మరింత రుచి కరంగా మార్చేందుకు ఎన్ఐఎన్, యూనిసెఫ్ వంటి సంస్థలు, నిపుణులతో కమిటీ వేశాం. వారి నివేదిక ఆధారంగా అంగన్‌వాడీలకు సరఫరా అవుతున్న ఆహారంలో మార్పులు, చేర్పులు చేస్తాం. 14 నుంచి 18 ఏండ్లలోపు కిషోర బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పల్లిపట్టీ, చిరుధాన్యాల పట్టీలు అందిస్తాం. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఆసిఫాబాద్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేస్తాం.

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో 23 మొబైల్ అంగన్‌వాడీ వాహనాలను ఏర్పాటు చేసి అర్హులందరికీ గుడ్లు, ఆహారం చేస్తున్నాం. టేక్ హోమ్ రేషన్ ఇవ్వడమే కాకుండా.. ఆ ఇండ్లను అంగన్‌వాడీ సిబ్బంది సందర్శించి సరఫరా చేసిన ఆహారాన్ని తీసుకుంటున్నారా లేదా పరిశీలించి అవగాహన పెంచాలి. కిశోర బాలికలతో స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేస్తున్నాం. వారికి కూడా పౌష్టికాహారంపై అవగాహన పెంచాలి. మహిళల్లో ఎనిమియాను ఐదు శాతం తగ్గించేల చర్యలు చేపట్టాలి. ప్రతి మండలంలో కనీసం 3 అంగన్‌వాడీ భవనాలను నిర్మించే పనులను ప్రారంభించాలి.' అని అధికారులకు సూచించారు.

## కెసిఆర్ మాటలన్ని అబద్ధాలే

- కెసీఆర్ పై రాజా సింగ్ సంచలన వ్యాఖ్యలు
- కెసిఆర్ మళ్ళీ మీ గవర్నమెంట్ వస్తదనేది మర్చిపోండి

**హైదరాబాద్ ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**

బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్, బీజేపీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్ర వెనకబాటుకు కారణం ఆ రెండు జాతీయ పార్టీలే అని దుయ్యబట్టారు. కేసీఆర్ వ్యాఖ్యలపై బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ సంచలన కామెంట్స్ చేశారు. రాజా సింగ్ మాట్లాడుతూ.. కెసిఆర్ అన్ని అబద్ధాలే మాట్లాడారని అన్నారు. కెసిఆర్ అంటే జుటా.. మోడీ ప్రధానిగా ఉన్నప్పుడు దేవుడని పొగిడావు.. అప్పుడు ఎందుకు నిధుల గురించి అడగలేదు.. భయ పడ్డావ అంటూ ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో నేను అడిగినప్పుడు అబద్ధాలే చెప్పావు.. తెలంగాణకు పది లక్షల కోట్లు వచ్చాయి.. తెలంగాణ అభివృద్ధి కేంద్రం వల్లనే జరిగింది.. ప్రజలు మీ రాజ్యం చూశారు.. మీరు తెలంగాణను అప్పుల తెలంగాణ, మత్తు తెలంగాణ చేశారు.. యువకులు తాగుడుకు బానిస అవుతున్నారు.. దీనికి కారణం మీరే అని కేసీఆర్ పై మండిపడ్డారు. డబుల్ ఇంజన్ సర్కారు వస్తేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది అని ప్రజలు అనుకుంటున్నారు..

దురదృష్టం మా వాళ్ళు కరెక్ట్ లేరు.. మా నాయకులు కరెక్ట్ ఉంటే మొన్ననే బీజేపీ అధికారంలోకి వచ్చేదని అన్నారు. కొత్త ప్రసిడెంట్ వస్తారు.. ఆ ప్రసిడెంట్ ను తీసుకుని ప్రజల్లోకి వెళ్తాం.. కెసిఆర్ మళ్ళీ మీ గవర్నమెంట్ వస్తదనేది మర్చిపోండి.. మీరు ఫార్మ్ హౌస్ కు పోయి పడుకోండి అంటూ రాజా సింగ్ కేసీఆర్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు.

## పహల్గామ్ ఉగ్రదాడితో భారత్ పాక్ మధ్య ఉద్రిక్తత..

- పాక్‌తో పాటు బంగ్లాదేశ్‌పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్..
- పాకిస్తాన్ ఆంక్షలు విధిస్తున్న భారత ప్రభుత్వం..
- బంగ్లాదేశ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈశాన్య ప్రజల డిమాండ్..
- గంగా జలాల ఒప్పందాన్ని రద్దు చేయాలని అస్సాం సీఎం వినతి.

**అస్సాం ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ లో 26 మంది పర్యాటకులను బలిగొన్న ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారతదేశం పాకిస్తాన్‌పై కఠినమైన చర్యలు విధిస్తుంది. ఈ నేపథ్యంలో పాక్ కు దగ్గర అవుతున్న బంగ్లాదేశ్‌పై కూడా ఇలాంటి చర్యలు తీసుకోవాలని ఈశాన్య భారతదేశంలోని కీలక రాజకీయ నాయకులు, పలు పార్టీలు పిలుపునిచ్చాయి. అయితే పాక్ బంగ్లాదేశ్ మధ్య సన్నిహిత సంబంధాల గురించి అధికారులను అప్రమత్తం చేసినట్లు గత వారం అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తెలిపారు. ఆ తర్వాత కొన్ని రోజులకే పహల్గామ్ లో ఉగ్రదాడి చోటు చేసుకుంది. ఈ ఉగ్రదాడి తర్వాత బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్ తో లష్కరే తోయిబా నేతలు సమావేశం కావడం గమనార్హం.

ఇక, బీజేపీ నేత నిషికాంత్ దూబే మాట్లాడుతూ.. లష్కర్‌ఎతోయిబా నేతలు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది అని తేల్చి చెప్పారు. ఉగ్రవాద చొరబాట్లను ఆపడానికి, భారత్ బంగ్లాదేశ్ సరిహద్దులను మరింత పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా 1996లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న గంగా జలాల ఒప్పందాన్ని తప్పుపట్టారు. పాకిస్తాన్‌తో చేసుకున్న సింధు జలాల ఒప్పందాన్ని కేంద్రం నిలిపివేసినట్లే.. బంగ్లాదేశ్ తో చేసుకున్న గంగా జలాల ఒప్పందాన్ని కూడా రద్దు చేసుకోవాలని పేర్కొన్నారు.

అలాగే, బీహార్, పశ్చిమ బెంగాల్ సీఎంలు నీతిశ్ కుమార్, మమతా బెనర్జీలు కూడా తీస్తా జల ఒప్పందాన్ని వ్యతిరేకించారు అని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ పేర్కొన్నారు. దీంతో పాటు బ్రహ్మపుత్ర నది నీటిని బంగ్లాదేశ్‌లోకి వెళ్లడానికి నిరాకరించారు. ఎంతకాలం పాములకు నీళ్లు అందిస్తాం?.. వాటిని అణిచివేయాల్సిన సమయం ఆసన్నమైంది అని బిశ్వ శర్మ తెలిపారు. భారతదేశం మొత్తం ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాపై నమ్మకం పెట్టుకున్నాయి.. త్వరగా బంగ్లాదేశ్ తో చేసుకున్న గంగా బ్రహ్మపుత్ర ఒప్పందాలను రద్దు చేసుకోవాలన్నారు.

## రేవంత్‌రెడ్డికి కేసీఆర్ వెన్నంటి ఉన్నారు..

- కేసీఆర్, రేవంత్‌రెడ్డిపై సంచలన ఆరోపణలు
- రేవంత్‌రెడ్డికి కేసీఆర్ వెన్నంటి ఉన్నారు
- ప్రభుత్వానికి కేసీఆర్ సపోర్ట్ చేస్తున్నారు
- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**

బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కేసీఆర్, రేవంత్‌రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. ఉరితీసిన తప్పులేదని మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడినా.. రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ వెన్నంటి ఉన్నారని స్పష్టం అవుతుందని.. రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సపోర్ట్ చేస్తున్నారని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు.. 5 సంవత్సరాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగాలని కేసీఆర్ అంటున్నారని.. అంటే ఆ రెండు పార్టీలు ఒకటే నని స్పష్టం అవుతుందన్నారు. నిన్న రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత స్పందించారు. కేసీఆర్ సభ కొండంత రాగం తీసి దిక్కుమాలిన పాట పాడినట్టుగా ఉందని విమర్శించారు. తెలంగాణ విధ్వంసానికి కారణం కేసీఆర్ అన్నారు. సభకోసం రూ.150 కోట్లు ఖర్చు చేసి కనీసం లక్ష మందిని కూడా జమ చేయలేక పోయారని ఆరోపించారు.

"సభ అట్టర్ ఫ్లాప్ అయింది. తెలంగాణ కు కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చింది కేసీఆర్ నీకు తెలియదా? అన్ని తెలిసి 11 రూపాయలు కూడా ఇవ్వలేదని పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు. మీరు పాలివ్వలేదని తెలిసే మిమ్మల్ని ప్రజలు ఓడించారు. మావోయిస్టులను చర్చలకు పిలువలేదు కేసీఆర్... మీ ప్రభుత్వంలో ఎన్కౌంటర్లు చేయలేదా? హింసను వీడనాడి జన జీవనంలోకి రావాలని మావోయిస్టులకు విజ్ఞప్తి చెయ్యి.. అధికారం కోల్పోయి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారు... గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపి ఆ తరవాత వాళ్ళను చంపింది నిజం కాదా... ఆ ప్రభుత్వంలో మీరు కూడా భాగస్వాములే కదా? తెలంగాణలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది అని పగటి కలలు కంటున్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు అసహ్యించుకుంటారు తప్ప మిమ్మల్ని అక్కున చేర్చుకోరు. బీర్ఎస్ మోడల్ అంటే దుర్మార్గం, కుటుంబ పాలన, విధ్వంసం, అరాచకం. కాళేశ్వరం గురించి కెసిఆర్ ఎందుకు మాట్లాడరు. అది ఎత్తిపోతల పథకం కాదు, తిప్పి పోతల పథకం." అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## లారీల మాయాజాలంలో అన్నదాత అగచాట్లు..!

- లారీలు లేక ధరించని ధాన్యం.. రైతుల గుండెల్లో ఆందోళన
- కృత్రిమ కొరత కుట్ర.. నల్లమట్టి, ఇసుక వ్యాపారాలకే లారీలు
- పంట మట్టిపాలుకాక ముందు అధికారులు స్పందిస్తారా..?

**నిజామాబాద్ ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లాలో అన్నదాతలు పండించిన బంగారం కుప్పలుతెప్పలుగా కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయింది. ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ ధాన్యం రాశులు కళ్లెదుటే క్షీణిస్తుంటే రైతుల గుండెలు మాత్రం ఆందోళనతో కొట్టుకుంటున్నాయి. దీనికి కారణం లారీల కొరత.. ధాన్యాన్ని తరలించేందుకు లారీలు అందుబాటులో లేకపోవడంతో కొనుగోలు కేంద్రాలు ధాన్యం కుప్పలతో నిండిపోయాయి. రోజుల తరబడి రైతులు తమ ధాన్యంతో పడిగాపులు కాస్తున్నా, పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

దీని వెనుక అసలు కథ వేరే ఉంది.. లారీ కాంట్రాక్టర్లు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ధాన్యం తరలింపునకు వినియోగించాల్సిన లారీలను నల్ల మట్టి, ఇసుక వంటి ఇతర వ్యాపారాలకు మళ్లిస్తుండటంతోనే ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కష్టాన్ని, నష్టాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడుతున్నారు.

ఒక్కో గింజను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, ఎన్నో కష్టనష్టాలకోర్చి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు పడుతున్న బాధ వర్ణనాతీతం. సమయానికి ధాన్యం తరలింపు జరగకపోవడంతో నాణ్యత తగ్గిపోతోంది. మరోవైపు అప్పులు తెచ్చి వ్యవసాయం చేసిన రైతులు వాటిని తీర్చలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది బాగానే ఉంది. కానీ, ధాన్యం తరలింపునకు సరైన వ్యవస్థ లేకపోతే ఈ కేంద్రాలు రైతులకు ఏ విధంగా ఉపయోగపడతాయి..? లారీ కాంట్రాక్టర్ల స్వార్థపూరిత చర్యలకు అడ్డుకట్ట వేయకపోతే, రైతుల కష్టాలు ఇలాగే కొనసాగుతాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తక్షణమే లారీలను అందుబాటులోకి తెచ్చి ధాన్యం తరలింపునకు చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. లేదంటే, పండించిన పంట కళ్లెదుటే మట్టిపాలై, వారి జీవితాలు మరింత దుర్భరంగా మారే ప్రమాదం ఉంది. నిజామాబాద్ రైతుల ఆర్తనాదాలు ఉన్నతాధికారులకు వినిపిస్తాయా..? వేచి చూడాలి..!

## టైమ్, డేట్ ఫిక్స్ చేయండి.. ఎక్కడికి రమ్మన్నా వస్తా..

- కేసీఆర్‌కి టీపీసీసీ అధ్యక్షుడు సవాల్!
- బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్
- తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధం
- టైం వేదిక మీరే డిసైడ్ చేయండి..
- చర్చకు ఎక్కడికి రమ్మన వస్తా?
- మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు

**హైదరాబాద్ ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**



బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని.. తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్ అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధమన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. టైం వేదిక మీరే డిసైడ్ చేయండి.. చర్చకు ఎక్కడికి రమ్మన వస్తా? ఫాం హౌస్ దాటి వచ్చే దమ్ముందా కేసీఆర్? అంటూ సవాల్ విసిరారు. రజతోత్సవ సభలో జనాల కంటే విస్కీలు ఎక్కువ ఉన్నాయని.. సభలో అసలు మహిళలే కనిపించడం లేదన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ ప్రసంగంలో పసలేదు.. ఆయన శకం ముగిసిందని వ్యాఖ్యానించారు. దేశం కోసం ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని.. నకిలీ గాంధీలు అనడం కేసీఆర్ దుస్సాహసానికి పరాకాష్ట అని మండిపడ్డారు.. కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బీజేపీ - బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అనడానికి నిదర్శనం బీజేపీపై కేసీఆర్ రెండు నిమిషాల ప్రసంగమని ఆరోపించారు.

బీజేపీపై కేసీఆర్ విమర్శలు నెమలి పింఛంతో కొట్టినట్లు ఉందని.. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ చట్టంపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదని మహేష్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుట్రపన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ బిక్షతో ముఖ్యమంత్రి అయ్యావు అంటూ కేసీఆర్‌ను విమర్శించారు. "గాంధీ కుటుంబం పెట్టిన రాజకీయ భిక్షతో దొంగ పాస్ పోర్టుల బిజినెస్ చేసుకునే మీ కుటుంబం లక్షల కోట్లకు పడగలెత్తారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం కేసిఆర్ కి వెన్నతో పెట్టిన విద్య. పదేళ్లలో మీరు 60 వేల ఉద్యోగాలు ఇస్తే. మేము ఏడాదిలో 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి కేసిఆర్ కి గుండెల్లో గుబులు మొదలైంది. కేటీఆర్, హరీష్ రావు, కవిత ఆడుతున్న మూడు ముక్కల ఆటతో కేసీఆర్‌కి మతి భ్రమించింది." అని బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు.

## ప్రభుత్వానికి ఇచ్చిన టైం అయిపోయింది

- ఇకపై ప్రతి అంశంపై వెంటాడుతాం
- సర్కారు అరాచకాలను ఎండగడతాం

**హైదరాబాద్ ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**



ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ దేశ రాజకీయ చరిత్రలో అతిపెద్ద సభల్లో ఒకటిగా నిలిచిపోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణలో తిరిగి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనేనని, రజతోత్సవ సభకు లక్షలాదిగా వచ్చిన ప్రజలు చెప్పిన సందేశం ఇదేనని తెలిపారు. ఎల్కతుర్తితో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభపై ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కేటీఆర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేసిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమయం ఇచ్చామని.. ఇకపై ప్రతి అంశంపై ప్రభుత్వాన్ని వెంటాడుతామని హెచ్చరించారు. ప్రభుత్వ అరాచకాలను మరింతగా ఎండగడతామని కేటీఆర్ అన్నారు. నిన్నటి సమావేశం రజతోత్సవ కార్యక్రమాలకు ప్రారంభం మాత్రమేనని.. ఇకపై తానే ముందుండి పోరాడతానని కేసీఆర్ ప్రకటించారని గుర్తుచేశారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

## గ్రూప్1 అభ్యర్థుల నియామకంపై హైకోర్టు స్టే.. టీజీపీఎస్సీ కీలక నిర్ణయం..

- గ్రూప్-1 పరీక్షపై అప్పీల్ దాఖలు చేసిన టీజీపీఎస్సీ
- సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై సవాల్
- అభ్యర్థుల నియామకంపై ఇప్పటికే స్టే విధించిన సింగిల్ బెంచ్

**హైదరాబాద్ ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**




గ్రూప్1 అభ్యర్థుల నియామకంపై హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై టీజీపీఎస్సీ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్1 పరీక్షపై టీజీపీఎస్సీ అప్పీల్ దాఖలు చేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై రేపు తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనుంది.

కాగా.. తెలంగాణలో గ్రూప్ 1న నియామకాలు సందిగ్ధంలో పడ్డాయి. గ్రూప్1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. 19మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఒక నిరుద్యోగ అభ్యర్థి పరీక్షల్లో అక్రమాలపై హైకోర్టును ఆశ్రయించారు. రెండు సెంటర్లలో పరీక్షలు రాసిన వారే ఎక్కువగా ఎంపిక కావడంపై 20మంది అభ్యర్థులు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ గ్రూప్ 1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు అర్హత సాధించిన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరపాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించింది. వారికి నియామక పత్రాలను మాత్రం తుది తీర్పు తర్వాత అందించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై టీజీపీఎస్సీ ఈ నిర్ణయం తీసుకుంది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు

**ముత్తారం,పెద్దపల్లి బ్యూరో,ఏప్రిల్28(ప్రజాక్షేత్రం):**



ముత్తారం మండలం పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పులిగంటి రాజేశం తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు దొడ్డ బాలాజీ సోమవారం పరామర్శించారు.మృతిరాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించాడు.మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని సంతాపం వ్యక్తం చేశాడు.ఆయన వెంట చెల్కల జితేందర్ యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షుడు నర్ల మల్లయ్య,మాజీ ఎంపిటీసి బండ సమ్మయ్య,నాయకులు చెల్కల ఓదెలు,కిషన్,ఒడ్నాల సమ్మయ్య,బత్తుల మల్లయ్య,జంగిటి తిరుపతి,ఇట్టం గట్టయ్య,బండ పోచాలు ఉన్నారు.



## ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- పెద్దపల్లి అదనపు కలెక్టర్ డి.వేణు.
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్.

**పెద్దపల్లి బ్యూరో,ఏప్రిల్28(ప్రజాక్షేత్రం):**ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అన్నారు. శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పులపల్లి గ్రామానికి చెందిన కనకయ్య తనకు సర్వే నెంబర్ 778 లో 30 గుంటలు,779 లో 30 గుంటల భూమి ఉందని,భూ భారతి ద్వారా పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన డి.నరేందర్ తమ అమ్మగారికి ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 76 ప్రకారం సర్వే నెంబర్ 68 లో 125 చదరపు గజాల భూమి వచ్చిందని,తమ అమ్మగారు 2020 అక్టోబర్ 18న మరణించారని ఆ భూమిని అమ్మ వారసులైన తమ పేరు మీద మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మే 1 నుంచి జూన్ 10 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.
- 305 ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులకు సమ్మర్ క్యాంపు.
- సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదు పూర్తిగా ఉచితం.
- జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో సమ్మర్ క్యాంపు నిర్వహణ.
- ఉల్లాసవంతంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తూ ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పన.
- సమ్మర్ క్యాంప్ నిర్వహణ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్.

**పెద్దపల్లి బ్యూరో,ఏప్రిల్28(ప్రజాక్షేత్రం):** పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం మే 1 నుంచి జూన్ 10 వరకు ఉచితంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.వేసవి సెలవులలో జిల్లాలోని అన్ని గ్రామాలలో 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థుల కోసం 400 మంది వాలంటీర్లతో 305 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని,ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గం.వరకు సమ్మర్ క్యాంప్ ఉంటుందని అన్నారు.ఈ సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు ఉండదని,పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నామని,జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని,వాలంటీర్లు విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా గైడెన్స్ ఇస్తారని,సమ్మర్ క్యాంపులో అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలపై మంచి ప్రభావం పడే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు.విద్యార్థులకు గొప్ప లక్ష్యాలను ఏర్పరచు కోవడం నేర్పాలని,సమ్మర్ క్యాంపు ఉల్లాస వంతంగా నిర్వహిస్తూ జీవితానికి అవసరమైన ముఖ్య పాఠాలను బోధించడం,క్రీడలు,నీతి కథలు చెప్పడం,చదువు ప్రాముఖ్యత వివరించడం,విలువలు,మోరల్స్ బోధిస్తామని



కలెక్టర్ తెలిపారు.సమ్మర్ లో జరిగే సమ్మర్ క్యాంపును 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని,తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా సమ్మర్ క్యాంప్ కు పంపాలని,వాలంటీర్లకు గౌరవ వేతనం కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ సమ్మర్ క్యాంప్ ను అందరూ వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


## సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి.చంద్రశేఖర్ సరెండర్.

**రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్.**

**పెద్దపల్లి బ్యూరో,ఏప్రిల్28(ప్రజాక్షేత్రం):**రామగుండం జనరల్ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్న రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి.చంద్రశేఖర్ ను సరెండర్ చేస్తున్నట్లు రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్ 26న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ రామగుండం ఆసుపత్రి పరిశీలన సందర్భంగా సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి.చంద్రశేఖర్ ఆసుపత్రిలో ఎం.ఐ.సి.యూ వార్డు పేషంట్లతో దురుసుగా ప్రవర్తిస్తూ వైద్య వృత్తికే అవమానకరంగా వ్యవహరించడం ఆసుపత్రిలో రోగులకు జరిగే సేవలకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించడం పట్ల జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు. రోగులతో కూడా దురుసుగా ప్రవర్తిస్తారని అనేక ఫిర్యాదుల ఉన్నాయని,ఎటువంటి సమాచారం అందించకుండా రెండు రోజుల పాటు విధులకు గైర్హాజరు అయ్యారని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ ను సరెండర్ చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామగుండం జనరల్ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్న డాక్టర్ బి.చంద్రశేఖర్ ను ప్రజా ఆరోగ్యం కుటుంబ సంక్షేమం సంచాలకులకు సరెండర్ చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అన్ని వర్గాల్లో ఉత్సాహం నింపిన కేసీఆర్ స్పీచ్

- స్వచ్ఛందంగా తరలివచ్చి సభను సక్సెస్ చేసిండ్రు.
- సభ సక్సెస్ కు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్.



**మంథని,పెద్దపల్లి బ్యూరో,ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**తెలంగాణ సాధన కోసం ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించిన రజతోత్సవ సభలో మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ స్పీచ్ ప్రజల్లో ఉత్సాహం నింపిందని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు.రజతోత్సవ సభకు ఎన్ని అడ్డంకులు పెట్టిన మంథని నియోజకవర్గం లోని కమాన్ పూర్,రామగిరి,ముత్తారం,మంథని,మల్హర్,కాటారం,మహాముత్తారం,మహదేవ్ పూర్,పలిమేల మండలాల నుంచి పెద్దఎత్తున నాయకులు,కార్యకర్తలు,కార్మికులు,కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు,ఆటో డ్రైవర్లు మరియు వివిధ వర్గాలకు చెందిన వారు స్వచ్ఛందంగా తరలివచ్చి సక్సెస్ చేసినందుకు ఆయన ధన్యవాదములు తెలియజేశారు.గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలను కార్యకర్తలను అభిమానులను సభకు తీసుకువెళ్లి సభా సక్సెస్ కు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రజతోత్సవ సభలో కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాటను అర్థం చేసుకోవాలని ఆయన స్ఫూర్తితోనే ముందడుగు వేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగిన భీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివచ్చిన కార్మికులు కర్షకులు మేధావులు పార్టీ శ్రేణులు అన్ని వర్గాల ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఊషన్నపల్లిలో మే 1నుంచి సమ్మర్ స్కూల్ ప్రారంభం

**ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య**



**పెద్దపల్లి బ్యూరో,ఏప్రిల్28(ప్రజాక్షేత్రం)** పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లిలోని ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సమ్మర్ స్కూల్ ప్రారంభించనున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తెలిపారు.సోమవారం ఆయన పాఠశాలలో సమ్మర్ స్కూల్ ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వాదేషానుసారం గ్రామంలోని 1నుంచి 7వ తరగతి చదివే పిల్లల సౌకర్యార్థం ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో వచ్చే నెల 1న సమ్మర్ స్కూల్ ప్రారంభిస్తామన్నారు.వేసవి సెలవుల నేపథ్యంలో పాఠశాల పిల్లలు ఒకటిన్నర నెలల పాటు చదువుకు దూరమవుతున్నారని,దాంతో ఇదివరకు నేర్చుకున్న అంశాలను పిల్లలు మరచిపోయే అవకాశముందన్నారు.పిల్లలు నేర్చుకున్న అంశాలకు గ్యాప్ (విరామం) లేకుండా వారి చదువు కొనసాగించేందుకు సమ్మర్ స్కూల్ చాలా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు .ఈ స్కూల్లో చదువుతో పాటు క్రాఫ్ట్,డిజైన్ వివిధ రకాల కృత్యాలు,ఆటపాటలతో ఆనందకరమైన వాతావరణంలో మానసిక వికాసానికి దోహదపడే అనేక అంశాలను బోధిస్తారన్నారు.గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో ఈ పాఠశాలలు నడుస్తాయని,మండల విద్యాధికారి,సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తారన్నారు. గ్రామంలోని విద్యావంతులను సమ్మర్ స్కూల్ వాలంటీర్ గా నియామకం చేస్తారన్నారు. ఊషన్నపల్లి గ్రామంలోని పిల్లలందరూ ఎవరూ కూడా ఊర్లకు వెళ్లకుండా,ఎండలో తిరగకుండా సమ్మర్ స్కూల్లో జాయిన్ అయి,విజ్ఞానంతో పాటు వివిధ అంశాల్లో విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని,ఇది పూర్తి ఉచితమని ఈర్ల సమ్మయ్య తెలిపారు.ఊషన్నపల్లి గ్రామంలోని తల్లిదండ్రులు వారి పిల్లలందరూ కూడా ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్



- నిషేధిత గంజాయి పై ఉక్కుపాదం.
- గోదావరిఖని ఏసిపి మడత రమేష్.

**పెద్దపల్లి బ్యూరో,ఏప్రిల్28(ప్రజాక్షేత్రం)**

ప్రభుత్వ నిషేధిత గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు గోదావరిఖని ఏసీపి మడత రమేష్ తెలిపారు.రామగుండం కమిషనరేట్ పరిధిలోని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు.పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామ శివారులోని రాజేందర్ నగర్ వద్ద ముగ్గురు వ్యక్తులు రెండు కిలోల గంజాయి తరలింపుకు సిద్ధంగా ఉన్న వారిని పక్క సమాచారం మేరకు కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ దాడి చేసి పట్టుకున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చింతూరు మండల కేంద్రం కు చెందిన సవలం మల్లేష్ జగిత్యాల జిల్లా గుడిసెలపేట చెందిన అలక సందీప్,మద్దెల హరీష్ లు ద్విచక్ర వాహనంపై రెండు కిలోల గంజాయిని ఓపెన్ ప్లాట్స్ వద్ద తరలించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో పక్క సమాచారంతో ఎస్సై కొట్టే ప్రసాద్ తన సిబ్బందితో వెళ్లి ముగ్గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద రెండు కిలోల గంజాయి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి తెలిపారు. అలాగే తమ తల్లిదండ్రులు పిల్లలను గంజాయికి మత్తుకు బానిస కాకుండా చూసుకునే బాధ్యత వారి కుటుంబ సభ్యులపై ఉందని ఏసీపి రమేష్ అన్నారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో నిషేధిత గంజాయి పై ఉక్కుపాదం మోపడం జరుగుతోందని ఎప్పటికప్పుడు బస్టాండ్లలో రైల్వేస్టేషన్లో నిఘా పెట్టి అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేయడం జరుగుతుందని ఎసిపి తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో,పట్టణ ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి అమ్మితే తమకు సమాచారం ఇస్తే తమ పేర్లను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాద్ రావు,కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్,ఏఎస్సై బాలాజీ నాయక్,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి**



**వనపర్తి ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**మంగళవారం రోజున వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీ గార్డెన్ లో, మధ్యాహ్నం 2:30 గంటలకు నిర్వహించే జై బాబు, జై భీమ్, జై సంవిదాన్, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపు నిచ్చారు. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, డాక్టర్. జి.చిన్నారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి. టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజు. జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమ సమన్వయకర్త వెన్నెలమ్మ, జాన్ మొహమ్మద్ నసీర్, సంజీవ్ ముదిరాజ్, గౌరీ సతీష్ గార్లతో, పాటు పలువురు ముఖ్యులు పాల్గొననున్నారు. కావున ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులతో పాటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల, గ్రామాల, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో అధ్యక్షులు, సింగిల్ విండో డైరెక్టర్లు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వ్యవసాయ అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు, ఎన్ఎస్ యూఐ సంఘాల నాయకులు, సభ్యులు, మహిళా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ పెద్దలు, పార్టీ శ్రేణులు, ఎస్సి, ఎస్ టీ, బి సి, మైనార్టీ విభాగాల నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మరో కుంభమేళాగా రజతోత్సవ సభ

- సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి
- సభకు విచ్చేసిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు

**వనపర్తి ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):** నిన్న అనగా ఆదివారం రోజు, వరంగల్ లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రజతోత్సవ సభ,మరో కుంభమేళగా బిఆర్ఎస్ రజతోత్సవ సభ జరగడం నిజంగా ఈ సభకు మరో "మహాకుంభమేళా రజతోత్సవ సభ అని పెట్టడం" బావుంటుందని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆనందము వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వనపర్తి జిల్లా నుండి 35 వేల మంది బయల్దేరి వెళ్లడం నాడు, నేడు, ఏనాడు అయినా బిఆర్ఎస్ ప్రజల కోసం పనిచేస్తుంది అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. దక్షిణ భారతదేశంలో మరో కుంభమేళాగా, తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ రజతోత్సవ సభ జరిగిందని అన్నారు. రజతోత్సవ సభలో బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ ప్రజలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారని, తెలంగాణ ప్రజలంతా ఎదురు చూశారని, పదేళ్లపాటు అభివృద్ధి చేసిన నేడు 16 నెలలు ప్రతిపక్షంలో ఉన్న తెలంగాణ ప్రజల కోసమే బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. అంచనాల గురించి బిఆర్ఎస్ సభ విజయవంతం కావడంతో నాయకుల్లో, కార్యకర్తల్లో ఆనందం కంటికి కనబడట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ 17 నెలల పాలన వైఫల్యాలు, అబద్ధపు హామీలు, దౌర్జన్యాలకు చెంపపెట్టు ఈ సభ అని జోస్యం చెప్పారు. అంశాలవారీగా వాటికి సమాధానం చెప్పలేని మంత్రులు, కారు కూతలు కూస్తున్నారని, దానిని వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అని, రాజతోత్సవ సభతో యావత్ తెలంగాణ కెసిఆర్ వెన్నంటి ఉందని ప్రజలు మరోసారి రుజువు చేశారని సంతోషం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఇన్నాళ్లు మౌనంగా ఉన్నారని, నిన్న జరిగిన భారీ బహిరంగ సభలో, కాంగ్రెస్ పార్టీ అధికారం అడ్డు పెట్టుకొని, సభా సజావుగా సాగకుండా ప్రజలు సభకు రాకుండా ఎన్ని అడ్డంకులు సృష్టించిన జన సునామీని ముందు వారి ఆటలు సాగలేదని మండపడ్డారు. కెసిఆర్ ఇన్నాళ్లు మౌనంగా ఉన్నారని, వరంగల్ సభలో ప్రజలకు ఎలాంటి సంకేతాలు ఇవ్వబోతున్నారని, తెలంగాణ ప్రజానీక వెదురు చూసారని, మండే ఎండల్ని లెక్క చేయకుండా లక్షలాదిగా తరలివచ్చిన తెలంగాణ ప్రజలకు, ఉమ్మడి పాలమూరు ప్రజలకు, వనపర్తి నియోజకవర్గం ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



## పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో పట్టపగలే దారుణ హత్య.

**పెద్దపల్లి బ్యూరో,ఏప్రిల్28(ప్రజాక్షేత్రం):**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో సోమవారం మధ్యాహ్నం దారుణ హత్య జరిగింది. మృతుడు అప్పన్నపేట గ్రామానికి చెందిన పొలం కుమార్ (40)ను కత్తితో గొంతు కోసి చంపిన యువకుడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. హత్య చేసిన వ్యక్తి దొంగతుర్తి గ్రామానికి చెందిన వేల్పుల సతీష్‌గా పోలీసులు గుర్తించారు.ఈ హత్యకు వివాహేతర సంబంధమే కారణమని భావిస్తున్నారు. నిందితుడు తో పాటు ఓ మహిళను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు డెడ్ బాడీని పోస్ట్ మార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## మే డేను జయప్రదం చెయ్యండి

**గట్టమ్మ జీపీ కార్మికుల అధ్యక్షురాలు**



**పెద్దమండడి 28(ప్రజాక్షేత్రం):**మే 1న గురువారం జరిగే కార్మిక వర్గం, పెద్ద ఎత్తున పాల్గొని అమరులైన కార్మికులకు జ్ఞాపకంగా జెండా ఎగురవేసి, అట్టి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షురాలు గట్టమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికుల హక్కుల కోసం జరిగిన మహత్తరమైన పోరాటం, అమరవీరుల స్ఫూర్తితో అవతరించిన ఎర్రజెండా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పోరాటాలు, విజయాలు సాధించిందన్నారు. నేటి పాలకులు కార్మికుల హక్కులను కాలరాస్తూ ప్రజల జీవితాలతో చెలగాట మాడుతున్న వారిపై పోరాటాలపై సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. త్యాగాలు చేసి, అమరులైన వారిని స్మరించుకుంటూ భవిష్యత్ పోరాటాలకు బాటలు వేయడానికి గత జ్ఞాపకాలు నెమరు వేసుకొని కార్మికుల ఉద్యమ నాయకులు చేసిన పోరాటాలను స్మరించుకుంటూ జరుపుకునే మే డే, కార్యక్రమంలో పెద్ద ఎత్తున పెద్దమండడి మండల పరిధిలోని అన్ని గ్రామాల కార్మికులు పాల్గొని మే డే ను జయప్రదం చేయాలని పిలిమినిచ్చారు. మే డే స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక, వ్యతిరేక, విధానాలపై సంఘటితంగా పోరాటాలు చేయాలని పెద్దమండడి మండల కార్మిక విభాగం అధ్యక్షురాలు గట్టమ్మ పిలుపునిచ్చారు.



## దెందులూరు నియోజకవర్గం ముఖ్య నాయకులతో భేటీ అయిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 28 (ప్రజాక్షేత్రం):**దెందులూరు దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన నియోజకవర్గ సమన్వయ కమిటీ,సహా నియోజకవర్గ కూటమి ముఖ్య నేతల భేటి ముఖ్య అతిథిగా పాల్గొన్న "ప్రధాన మంత్రి మోదీ అమరావతి పర్యటన" కార్యక్రమ ప్రత్యేక నియోజకవర్గ పరిశీలకులు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కొత్త పేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నియోజకవర్గ పరిశీలకులు చెన్నుపాటి గాంధీ ,బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ , నియోజకవర్గ జనసేన ముఖ్య నాయకులు. మే 2వ తేదీన అమరావతిలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ చేతల మీదుగా జరగనున్న అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునః ప్రారంభం కార్యక్రమాన్ని భారీగా విజయవంతం చేసే దిశగా దెందులూరు నియోజకవర్గంలో సన్నాహక సమావేశం క్యాడర్ కు దశ దిశా నిర్దేశం చేసిన నాయకులు ఈ సందర్భంగా కార్యక్రమ దెందులూరు నియోజకవర్గం ప్రత్యేక పరిశీలకులు,కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు మాట్లాడుతూ "రాజధాని లేని రాష్ట్రానికి అమరావతి వంటి గొప్ప రాజధాని నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు నాయుడు నిర్ణయించుకున్నారు అని,గత వైసిపి ప్రభుత్వం అమరావతి రాజధాని తీవ్రంగా నాశనం చేసిందని తెలిపారు.ఆనాడు 2019లో అదే ప్రభుత్వం కొనసాగి ఉండుంటే ఈనాడు రాజధాని నిర్మాణం పూర్తి అయ్యి రాష్ట్రానికి మరింత అభివృద్ధి చేసేందుకు మెరుగైన అవకాశాలు ఉండేవని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు గారు తెలిపారు. మూడు రాజధానుల పేరుతో ఆనాడు జగన్ రాష్ట్రంలో మూడు ముక్కలాట నడిపారని, ఈరోజు తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారు మహాసంకల్పంతో రాజధాని నిర్మాణం పనులు పునః ప్రారంభానికి భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ సహకారంతో అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుసంపన్నం అవ్వటానికి అమరావతి రాజధాని ఎంతో అవసరం అని,ఈ సందర్భంగా మే రెండవ తేదీన అమరావతిలో జరగనున్న అమరావతిలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరగనున్న అమరావతి రాజధాని నిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమానికి దెందులూరు నియోజకవర్గానికి పరిశీలకులుగా తాను రావడం ఎంతో గర్వంగా ఉందని రావడం జరిగిందని తెలిపారు. స్థానిక దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తనకు ఎంతో సన్నిహిత మిత్రుడు అని, అనుభవజ్ఞుడు అని ,ఎంతో మందికి ఆయన ఒక రోల్ మోడల్ గా నిలిచారు అని చింతమనేని అంటేనే ఒక బ్రాండ్ ఇమేజ్ ఉన్న వ్యక్తిగా ఉండటం ఎంతో అభినందనీయమని తెలిపారు ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహా సంకల్పంతో ఆంధ్రుల ఆత్మగౌరవంకి ప్రతీకగా అమరావతి రాజధాని నిర్మాణం చరిత్రలో నిలిచిపోనుందని,ప్రజా రాజధాని అమరావతిని నాశనం చేయటం కోసం గత వైసిపి ప్రభుత్వం ఎన్నో కుట్రలు చేసింది అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే అమరావతి రాజధాని అడ్డంకులు పరిష్కరించి ప్రజా రాజధాని నిర్మాణం ముందుకు సాగుతుంది అని,మే 2వ తేదీన భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి చేతుల మీదుగా అమరావతిలో లక్ష కోట్ల రూపాయల అభివృద్ధి పనులతో పండగ వాతావరంలో జరగనున్న అమరావతి రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభ కార్యక్రమాన్ని దెందులూరు నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమానికి దెందులూరు నియోజకవర్గం నుంచి దాదాపు 70 బస్సుల్లో తో పాటు కార్ల ద్వారా వేలాదిగా కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు అమరావతికి తరలి వెళ్ళనున్నట్లు, వారికి సౌలభ్యం కోసం గన్నవరం వద్ద భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కార్యక్రమానికి వెళ్లే దెందులూరు నియోజకవర్గం ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వేసవి నీ దృష్టిలో ఉంచుకొని ఎండతాపం తగలకుండా కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ సూచించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం నెలకొన్నటువంటి పరిస్థితులు అందరికీ తెలిసినవే అని అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీద ఉన్నటువంటి అభిమానంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునః ప్రారంభ కార్యక్రమానికి హాజరవుతున్నారని తెలిపారు అంతర్జాతీయ స్థాయిలో దేశం గర్వించదగ్గ విధంగా అమరావతి రాజధాని నిర్మాణం కాబోతుందని ఎందుకు కేంద్రం తరఫున బిజెపి కేంద్రం తరఫున నరేంద్ర మోడీ సర్కార్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, ఈ కార్యక్రమానికి దెందులూరు నియోజకవర్గం పరిధిలోని తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని ఘనవిజయం విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్ తెలిపారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), లావేటి శ్రీనివాస్, బొప్పనసుధ, నంబూరి నాగరాజు, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, గారపాటి రామ సీత, మోతుకూరి నాని, నేతల రవి, గుత్తా అనిల్, మోరు శ్రావణి, జనసేన నాయకులు పవన్, ఉప్పు కల్కి రమేష్ , గరికిపాటి నాగేశ్వర రావు (చంటి బాబు), సహా కూటమి నాయకులు మంచినేని శ్రీనివాస్, మాగంటి ప్రభాకర్ (లాయర్ ప్రభాకర్ ), కమ్మ శివరామ కృష్ణ, కొండయ్య చౌదరి, బోడ్డేటి మోహన్, శివ మణి గౌడ్, మోరు విజయ రామరాజు, యూత్ రామక్రిష్ణ సహా పలువురు క్లస్టర్ ఇంచార్జిలు యూనిట్ ఇన్చార్జులు తోపాటు టిడిపి బిజెపి జనసేనకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కు అధికారం పోయిన గర్వం, నియంతృత్వ ధోరణి తగ్గలేదు..

- **పేద మహిళలు తిరిగే ఉచిత బస్సును హేళన చేస్తావా.. సిగ్గుందా..?**
- **సోనియాగాంధీ కాళ్లు పట్టుకున్న సంగతి మర్చిపోయావా..?**
- **పత్రిక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.**

**ఖమ్మం,ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన పత్రిక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ పీకలదాకా తాగి ఇన్ని రోజులు ఫామ్ హౌస్ లో గురకలు పెట్టిన పచ్చి తాగుబోతువి.. 10 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకున్న ఆంబోతువి.. నువ్వు కాంగ్రెస్ పాలన గురించి మాట్లాడుతున్నావా..? తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ ను విమర్శించే అర్హత ఉందా..? నీ కుటుంబానికి తప్ప రాష్ట్రానికి నువ్వు చేసింది ఏమిటి..? దేవుడి మీద ప్రమాణాలు చేసి అబద్ధాలు చెప్పింది ఎవరు.?. నీవు నీ కుటుంబ సభ్యులు మొత్తం కలిసి సోనియా గాంధీ కాళ్లు పట్టుకొని తెలంగాణ అడిగింది ఎవరు..? పదేళ్లపాటు తెలంగాణను అడ్డంగా దోచుకుని తెలంగాణ ఆస్తులను తెగనమ్మి రెపో మాపో జైలులో చిప్పకూడు తినబోతున్న నీకు నీ కుటుంబ సభ్యులకు కొంచెమైనా ఇంకిత జ్ఞానం ఉందా ?బీఆర్ఎస్ రజతోత్సవ ఉత్సవంలో భాగంగా వరంగల్ జిల్లాలో కేసీఆర్ ప్రసంగంపై ఆయన తీవ్రస్థాయిలో స్పందించారు. నాయకులు, ఎమ్మెల్యేలతో మొదలుకొని నీ కొడుకు, కూతురు, అల్లుడిని రాష్ట్రం మీద వదిలి అడ్డంగా దోచుకునేందుకు అనుమతులు ఇచ్చావు.ఫామ్ హౌస్ లో కూర్చుని మందు కొడుతూ కమిషన్ల సూట్ కేసులు అందుకున్నావు.. నువ్వు కాంగ్రెస్ పాలన గురించి మాట్లాడడం విచిత్రంగా ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలన అడ్డగోలు దోపిడీకే సరిపోయిందని అన్నారు. ఉద్యమంలో ప్రాణాలకు తెగించి పోరాడిన అమరవీరుల కుటుంబానికి గాని, తెలంగాణ పోరాట యోధులకు గాని ఏం చేశాడో చెప్పాలని ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక యువతను రోడ్డుపాలు చేసింది కేసీఆర్ కాదా ..అని ప్రశ్నించారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని, వారికి మూడు ఎకరాల భూమి ఇస్తానని వాగ్దానం చేసి వారిని ఎంత మోసం చేశాడో అందరికీ తెలుసు అన్నారు. రాష్ట్రానికి ఉద్యోగాలు ఇవ్వలేదు గాని తన కుటుంబానికి మాత్రం ఉద్యోగాలు ఇచ్చాడని, ఎంపీగా కవిత ఓటమిపాలు అయితే వెంటనే ఎమ్మెల్సీగా పోస్టు ఇచ్చి ప్రోత్సహించాడని ఎద్దేవా చేశారు. ఇక తండ్రి అధికారాన్ని చూసుకొని రెచ్చిపోయిన కొడుకు కేటీఆర్ డ్రగ్స్ మాఫియా కు లీడర్ గా మారారని ఆరోపించారు. ఫార్ములా రేసులో అడ్డగోలుగా సంపాదించాడన్నారు. ఎక్కడపడితే అక్కడ భూములు ఆక్రమించాడని, ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాల లీకేజీ తో 20 మంది విద్యార్థులు మరణానికి కెసిఆర్ కుటుంబం కారణమయ్యారని ధ్వజమెత్తారు. నిరుద్యోగులను ఆగం చేసి, రేషన్ కార్డులు ఇవ్వకుండా నిరుపేదలను ఆగం చేసి ఇప్పుడు ఆరిందలా మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. వరంగల్ ను ఇస్తాంబుల్ చేస్తానన్న కెసిఆర్ సిగ్గు లేకుండా అక్కడ బహిరంగ సభ పెట్టడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కాళేశ్వరం అవినీతి కేసులో త్వరలోనే జైలు ఊచలు లెక్కపెట్టేందుకు



మామ అల్లుళ్లు సిద్ధంగా ఉండాలని హెచ్చరిక జారీ చేశారు. ఒక ఇంజనీరే 200 కోట్లకు పైగా అడ్డంగా దొరికిపోతే ఇంకా ఎన్ని వేలకోట్ల అవినీతి జరిగిందో వేరేగా చెప్పనక్కర్లేదని రాయల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉచిత బస్సు అంత చులకనా, నిరుపేదల ప్రయాణ సాధనమైన ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించడం వల్ల గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వచ్చి పనులు చేసుకుని కూలీలు,చిరు ఉద్యోగులు, చిరు వ్యాపారులకు ఎంతో మేలు జరుగుతుంటే ఆ పథకాన్ని కూడా కేసిఆర్ హేళన చేసి మాట్లాడడం మహిళలను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు..ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న కెసిఆర్ 10 ఏళ్లలో ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. నేరెళ్లలో దళిత యువకులను చిత్రహింస పెట్టడం,ఖమ్మంలో రైతులకు సంకెళ్లు వేసి జైలుకు పంపడం,అంగన్వాడీ మహిళల మీద దాడులు,ఇసుక దందాలో వేలకోట్ల సంపాదన,పంచాయతీ బిల్లులకు ఎగనామం, నిరుద్యోగుల పట్ల మోసం,మిషన్ భగీరథ, మిషన్ కాకతీయలో అడ్డగోలు కమిషన్ల దోపిడీ,ధరణి పేరిట విలువైన భూముల ఆక్రమణ, సాక్షాత్తు ఆయన కూతురు కల్వకుంట్ల కవిత లిక్కర్ కుంభకోణంలో వందల కోట్ల దోపిడీ.. ఇవన్నీ పదేళ్ల పాలనలో కెసిఆర్ ఘనతలు అని ఎద్దేవా చేశారు.కెసిఆర్ పాలనలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదని, నిరుద్యోగులతో పాటు ఉద్యోగులను కూడా మోసం చేశారని అన్నారు.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీల గురించి మాట్లాడే అర్హత కేసిఆర్ కు లేదన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని వివిధ పథకాల ద్వారా అభివృద్ధి వైపు ముందుకు తీసుకొని పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ని ఏమైనా అంటే సహించేది లేదని,కెసిఆర్ కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ జావీద్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పోరేటర్ కమర్తపు మురళి,గజ్జి సూర్య నారాయణ,మద్ది వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి పర్యటన విజయవంతం చేయండి

**ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్.**

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 28 (ప్రజాక్షేత్రం):**చింతలపూడి పట్టణం మార్కెట్ కమిటీ ప్రాంగణం లో నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ముఖ్య అతిథి మరియు అమరావతి లో ప్రధానమంత్రి పర్యటన నిమిత్తం నియమింపబడిన నియోజకవర్గ పరిశీలకులు పల్లాడా స్వామి నాయుడు మరియు స్థానిక శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మరియు పరిశీలకులు మాట్లాడుతూ.. మే నెల 2 వ తేదీన అమరావతి పర్యటన నిమిత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రానున్న నేపథ్యంలో అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమాన్ని అందరూ కలసి విజయవంతం చేయాలనీ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు ఘంటా మురళి,నాలుగు మండలాల నుంచి నియోజకవర్గ ఇంచార్జ్ లు,నాలుగు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు,కూటమి నాయకులు,ముఖ్య క్యాడర్ మరియు కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

## ధాన్యం కనుగొళ్లను వేగవంతం చేయాలి

**సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి**

**వలిగొండ,ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలం లోతుకుంట ఐకెపి కేంద్రంలోని నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కనుగోలు చేసి రైతుల ఇబ్బందులను పరిష్కారం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. సోమవారం రోజున లోతుకుంటకు చెందిన రైతులు నిల్వ ఉన్నదాన్ని కనుగోళ్లు చేయాలని డిమాండ్ చేస్తూ వలిగొండ బోనగిరి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ధర్నా కార్యక్రమంలో రైతులకు మద్దతుగా పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి మాట్లాడుతూ 15 రోజుల క్రితం ప్రారంభం చేసిన ఐకెపి కేంద్రంలో ధాన్యం కనుగోళ్లు ప్రారంభించక పోవడం వల్ల రైతుల ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు. ప్రభుత్వం వెంటనే రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కమిటీ సభ్యులు కలుకూరి రామచందర్,వలిగొండ పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య,కిష్టయ్య,ఇస్తారీ సాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## రెండున్నర లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం.

**నారాయణపురం,ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**

అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిమ్మనగోటి శ్రీను అనే వ్యక్తికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సిఫారసులతో ఎల్ఓసి మంజూరు చేశారు.రెండున్నర లక్షల రూపాయల ఎల్ఓసి ప్రొసీడింగ్ కాపీని బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... అనారోగ్యంతో నా కుమారుడు నిమ్స్ హాస్పిటల్ లో ఆర్థిక ఇబ్బందులతో చికిత్స అందించలేని దశలో ఉన్నామని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే పెద్దమనసుతో స్పందించి వెంటనే ఎల్ఓసి మంజూరుకు సిఫారసు చేశారని అన్నారు. తన కుమారుని చికిత్సకు ఎల్ఓసిని మంజూరు చేయించి ప్రాణాన్ని కాపాడిన ఎమ్మెల్సీకి బాధితుని తల్లి కృతజ్ఞతలు తెలియజేశారు.ఎల్ఓసి ఇప్పించి ఆదుకున్న ఎమ్మెల్సీ కి రుణపడి ఉంటామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్ద శ్రీనివాస్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య,సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య,జిల్లా సమితి సభ్యులు కలకొండ సంజీవ, పల్లె మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## దమ్మపేటలో దుకాణాలు బంద్

దమ్మపేట ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):కాశ్మీర్ పహాల్గాం లో జరిగిన పైశాచిక దాడికి నిరసనగా దమ్మపేటలో బిజెపి కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు ఉగ్ర దాడికి నిరసనగా బంద్ చేయించి ,ఉగ్రవాద దాడులలో 28 మంది భారతీయులను చంపడాన్ని ప్రతి హిందువు ఖండించాలని అన్నారు కార్యక్రమంలో నాగేశ్వరావు, ముత్యలరావు, శిరీష, సతీష్ తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు పరిశీలన

**ఎన్.సరస్వతి తహసిల్దార్ పెద్దమందడి**

**పెద్దమందడి ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం, వెల్టూర్ గ్రామంలో, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను సేకరించి తహసిల్దార్ ఎన్.సరస్వతి సర్వే నిర్వహించారు. సోమవారం ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి డి.వెంకటస్వామి తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ధ్రువపత్రాలను, ఇళ్ల స్థలాలను పరిశీలించి సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. అర్హులైన లబ్ధిదారులకు గ్రామాలలో సర్వే నిర్వహిస్తున్నామని, మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పనులకు వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల వివరాలు స్వయంగా పరిశీలించారు. వెల్టూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు మరింత వేగవంతం చేయాలి అని, ప్రభుత్వ సూచించిన నిబంధనలకు అనుకూలంగా, నిర్మాణం చేపడితే బిల్లులు త్వరగా వస్తాయని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీలో ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వివరాలను కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కార్యదర్శి డి.వెంకట్ స్వామిని ఆదేశించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... పేదల సొంతింటి కల నిజం చేసేందుకు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేసిందని, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎన్.సరస్వతి, గ్రామపంచాయతీ కార్యదర్శి డి.వెంకటస్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, ఉప్పరి రామచంద్రయ్య, జి. ఆంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ మల్లికార్జున్, వద్దే శేఖర్, దయ్యాల శేఖర్, లబ్ధిదారులు, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## క్రీడాలో పాత్రికేయుల పాత్ర ఎంతో విలువైంది

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**




**రాజేంద్రనగర్ ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**క్రీడారంగం అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర ఎంతో విలువైందని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజేంద్రనగర్ జర్నలిస్ట్ క్రికెట్ టోర్నమెంట్ 2025 టీ షర్టులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతిలో మీదుగా ఆవిష్కరించారు. సోమవారం శివరాంపల్లి విజయ ఆనంద్ గార్డెన్లో జర్నలిస్టుల క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తున్నట్లు జర్నలిస్టులు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ....జర్నలిస్టులు నిరంతరం పని ఒత్తిడిలో ఉంటారని అన్నారు. వారు ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తూ నూతన ఉత్సాహంతో పని చేయాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహదం చేస్తాయన్నారు.



# కాకినాడ జిల్లాలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**20 సంవత్సరాల తర్వాత వెల్లువిరిసిన స్నేహబంధం**

**శంఖవరం,ఏప్రిల్ 28 (ప్రజాక్షేత్రం):** చదువులమ్మ చెట్టు నీడలో చెట్టాపట్టాలేసుకుని కలసితిరిగిన ఆ స్నేహితులు ఆదివారం ఉల్లాసంగా, ఉత్సహంగా గడిపారు. స్నేహితులంతా ఒకటై స్నేహబంధాన్ని మరింతగా బలపర్చుకొన్నారు. కాకినాడ జిల్లా,శంఖవరం మండలం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యదేవ కళాశాల ఆవరణలో శ్రీ వీర వెంకట సత్యదేవ డిగ్రీ కళాశాలలో 20022005 సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులంతా 20 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో అలనాటి పాత జ్ఞాపకాలను నెమరువేసుకొని శ్రీ వీర వెంకట సత్యదేవ ఆవరణలో ఆటపాటలతో ఉల్లాసంగా, ఉత్సహంగా గడిపారు.వివిధ వృత్తుల్లో,ఉద్యోగ, వ్యాపారాల్లో స్థిరపడి వివిధ ప్రాంతాల్లో ఉన్న వారంతా ప్రస్తుత బిజీ షెడ్యూల్లో కూడా స్నేహ బంధమే ముఖ్యమంటూ ఒకచోట కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.పూర్వ విద్యార్థులంతా తమ వయసుని సైతం పక్కనపెట్టి వినోద కార్యక్రమాలు పాల్గొని గీతాలాపన చేస్తూ పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ముందుగా పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అలాగే గ్రూప్ ఫోటో దిగి తమ జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు.మరొకసారి కలుద్దాం అంటూ ఒకరిని ఒకరు ఆత్మీయ వీడ్కోలు చెప్పుకున్నారు. ఈ ఆత్మీయ కలయికకు కృషి చేసిన స్నేహితులును తోటి విద్యార్థులు అభినందించారు.

# హుజురాబాద్ కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నాయకులు

**జమ్మికుంట,ఏప్రిల్ 28 (ప్రజాక్షేత్రం):** బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజావ్యతిరేక విధానాలపైన ఎన్నో పోరాటాలు,ఎన్నో ధర్నాలు , ఎన్నో రాస్తారోకోలు,ఎన్నో దీక్షలు చేసిన కాంగ్రెస్ నాయకుల మీద అక్రమ కేసులు,బైండోవర్ లు రోజు కోర్టు మెట్లు ఎక్కడమే ఆనవాయితీగా మారింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలలో బాగంగా అప్పటి హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రస్తుత ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అద్వర్యంలో హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది.అందులో భాగంగానే బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు ఈరోజు హుజూరాబాద్ కోర్టులో హాజరు కావడం జరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుకు కోర్టుకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైఎస్ చైర్మన్ దేశిని అయిలయ్య, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న,.సలీంఅఫ్సర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సొల్లు బాబు, హుజూరాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వేముల పుష్పలత,అలేటి సుశీల, మహేశ్వరి,కొఢెం రజిత పాల్గొన్నారు.



# అరులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

**జిల్లా డివిజన్ అధికారి సొమేశ్వరరావు**

**కొండాపూర్,ఏప్రిల్ 28 (ప్రజాక్షేత్రం ):** ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో సోమవారం నియోజకవర్గం ఇంచార్జి సోమేశ్వర్ రావు ఎంపీడీవో శ్రీనివాస్ తో కలిసి అనంతసాగర్ గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇందిరమైండ్లు మంజూరు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్,మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పీలా శ్రీనివాస రావు





**విశాఖపట్నం,ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం ):** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కు మేయర్ గా కూటమి అభ్యర్థి పీలా శ్రీనివాసరావు నేడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఇటువంటి చారిత్రాత్మకమైన మార్పుకు దోహదపడిన కార్పొరేటర్లు అందరికీ మరొకసారి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న పీల శ్రీనివాసరావు గారు విశాఖ అభివృద్ధిలో కీలకమైన పాత్ర పోషిస్తారని వినూత్నమైన కార్యక్రమాలతో దేశంలోనే అత్యుత్తమ మున్సిపల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విశాఖపట్నంకు మంచి రోజులు మొదలయ్యాయి అని మరోసారి గుర్తు చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో విశాఖ నగరం అభివృద్ధి పథంలో మరింత ముందుకు దూసుకెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు.మేయర్ పీలా శ్రీనివాసరావు నాయకత్వం లో విశాఖపట్నం మరింత ఉన్నతంగా అభివృద్ధి చెందాలని వైసీపీ పాలనలో గాడితప్పిన అభివృద్ధిని పట్టాలెక్కించాలని ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇండ్లు నిరు పేదలకే ఇవ్వాలి


**సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ**

**చండూర్,ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):** ఇందిరమ్మ ఇండ్లు భూమిలేని నిరుపేదలకు ఇవ్వాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. సోమవారం చండూరు మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మెమోరిండం డిప్యూటీ తహసిల్దార్ కు మెమోరండం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినప్రజా పాలన కార్యక్రమాల్లో భాగంగా నేర్మట గ్రామంలోఇందిరమ్మ ఇండ్ల కోసం సుమారుగా200 మంది దరఖాస్తు చేసుకున్నారని ,కొంతమందికి మాత్రమే నిరుపేదలను గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేస్తున్నారని,మిగతా నిరుపేదలను తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని వివిధ గ్రామాల్లో కూడా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని మిగతా గ్రామాల్లో కూడా నిరుపేదల ను గుర్తించి వారికి న్యాయం చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వికలాంగులకు రూ.6 వేలు,రూ.2 వేలు పింఛన్ ఉన్నోళ్లకు రూ.4 వేలు ఇస్తానని మాట ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హులైన వారికి ఇవ్వకుండా అనర్హులను ఎంపిక చేస్తున్నారని ఆయన అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా చొరవ తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈరటి వెంకటయ్య,బల్లెం స్వామి,నారపాక శంకర్, ఈరగట్ల నరసింహ,నారపాక నరసింహ,శంకర్,మల్లయ్య, బొమ్మ గోని యాదయ్య, శ్రీహరి,యాదయ్య, రమేష్,నారపాక అండాలు, మనోహర్,లింగమ్మ, ముత్తమ్మ,లక్ష్మమ్మ,సోనగోని లక్ష్మమ్మ,సరిత,నారపాక యాదమ్మ,మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకి పేరుపేరునా కృతజ్ఞతలు

**మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి**



**వలిగొండ,ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,భువనగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ ఎల్కతుర్తి రోడ్ లో జరిగిన బహిరంగ సభను విజయవంతం చేసిన మీ అందరికీ నమస్కారాలు అని తెలియజేశారు.కెసిఆర్ ఆశీస్సులతో కేటీఆర్ మార్గదర్శకములో భువనగిరి నియోజకవర్గం లోని పార్టీని తిరుగులేని శక్తిగా అవతరించేందుకు, మనమంతా కలిసికట్టుగా ప్రయాణం చేద్దామని తెలియజేస్తూ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కొక్కరికి పేరు పేరునా, మరొకసారి ధన్యవాదాలు తెలియజేశారు.

# పేదవారికి అందుబాటులో ఉంటూ ప్రజారోగ్యానికి ప్రాధాన్యతే ధ్యేయం

**-నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**

**విశాఖపట్నం,ఏప్రిల్ 28(పీజాక్షేత్రం):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి అభ్యర్థిగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు మేయరుగా ఎంపిక చేసి తనకు కీలక బాధ్యతలను అప్పచెప్పారని నగర మేయర్ గా ఎన్నికైన పీలా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం నగర మేయరుగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశం మందిరంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మా తండ్రిగారైన పీల మహాలక్ష్మి నాయుడు బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు పనిచేసేవారని ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పగించిన మేయర్ బాధ్యతలను చిత్త శుద్ధితో నెరవేరుస్తానని ,ముఖ్యంగా పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజారోగ్యానికి ప్రాధాన్యతను ఇస్తానని,తక్కువ కాలంలో వచ్చిన ఈ పదవిని దాని విలువలను మరింత పెంచుతానని,ప్రతి ఇంటికి తాగునీరు సకాలం లో అందించేందుకు కృషి చేస్తానన్నారు.నగర అభివృద్ధి విషయం లో ఒక ప్రణాళిక ప్రకారం వెళ్తూ ప్రజల ఇబ్బందులను తెలుసుకుని వారికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు, సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని,పారిశుద్ధ్యం,వీధిలైట్ల నిర్వహణ విషయం లో అధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మహా విశాఖపట్నం నగర పాలక సంస్థకు మేయర్ గా ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు మరియు విశాఖపట్నం లోక్ సభ సభ్యులు,విశాఖ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, కూటమి కార్పొరేటర్లకు కృతజ్ఞతలను తెలియజేశారు. తదుపరి పాత్రకేయుల సమావేశం అనంతరం నగర మేయరు పీలా శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు,డిప్యూటీ స్పీకరు రఘురామ క్రిష్ణం రాజు, మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యనారాయణ ను ప్రభుత్వ అతిధి గృహం లో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చాన్ని అందించి కృతజ్ఞతలు తెలిపారు.




# ఇందిరమ్మ ఇళ్లు అవకతవకలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి వినతి పత్రం అందచేత



**దమ్మపేట ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు అవకతవకలపై ఈరోజు జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ కి వినతి పత్రం అందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ డేరింగ్ డాషింగ్ అండ్ డైనమిక్ నాయకులు మరియు యూత్ ఐకాన్ పాలడుగుల లాజర్ ఈ కార్యక్రమం తదనంతరం పాలడుగుల లాజర్ మీడియాతో మాట్లాడుతూ మా మందలపల్లి గ్రామ పంచాయతీలో రెండవసారి కూడా ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో అవకతవకలు మధ్య జరుగుతున్నది గతంలో కూడా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేయగా అవకతవకలు జరగగా వెంటనే స్పందించి అధికారులకు ఫిర్యాదు చేయగా రెండోసారి ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించినారు రెండోసారి సర్వేలో గతంలో జరిగినటువంటి అవకతవకలకు మరల జరిగినవి ఇలా మళ్లీ అవకతవకలు జరగటానికి కారణం ఏమిటి పంచాయితీ కార్యదర్శి నిర్లక్ష్యమా లేక ఎవరి బలోపేతాలకు లొంగుతున్నారు మా మందలపల్లి గ్రామ పంచాయతీలో ఇప్పటివరకు మేమందరం అన్నదమ్ములుగా అక్క చెల్లెలుగా కలిసిమెలిసి ఉంటున్నాం కానీ మా మందలపల్లి గ్రామ ప్రజలకు కులాలు గుర్తు చేస్తూ మా మందలపల్లి ప్రజలను కులాలు వారిగా విడదీసి ఇళ్ళు మంజూరు చేయటం మాకు మాకు గొడవలు పెట్టడం చాలా బాధాకరం ఇటువంటి సంఘటనలు మళ్లీ మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి పటేల్ కి వినతి పత్రం అందించాను అని తెలిపారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గోడౌన్ లను ఆకస్మిత తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

**ఖమ్మం,ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):** ఖమ్మం జిల్లా, పెద్దతండా గోడౌన్ లను మరియు ముత్తగూడెం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆకస్మికంగా తనకి చేశారు.గోడౌన్ మిల్లర్లు అప్పగిస్తున్న సన్న బియ్యాన్ని నిల్వ చేస్తున్నారు.ఈ సన్న బియ్యాం రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్లును వారు క్షుణ్ణంగా పరిశీలించారు.ఎగుమతులు దిగుమతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.గోడౌన్ లో ఉన్న స్టాప్ రిజిష్టర్ ను తనిఖీ చేశారు.రిజిష్టర్ లోని నిల్వలకు,భౌతిక నిల్వలకు ప్రతి రోజు లెక్కలు సరి చూసుకోవాలని సూచించారు.గోడౌన్ పరిసరాలను తిలకించి పలు సూచనలు చేశారు.



# ఊర చెరువులో పడి వ్యక్తి మృతి

**నిజామాబాద్,ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**



ఆలూర్ మండల కేంద్రం లో ఉన్న ఊర చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు.కుటుంబీకుల వివరాల ప్రకారం పుట్ట నవీన్ S/o మల్లయ్య(41)సం"లు గత మూడు రోజుల క్రితం ఇంటి నుండి బయలుదేరి సోమవారం చెరువులో శవమై కనబడ్డాడు.వారం రోజుల క్రితం నుండి కడుపునొప్పితో బాధపడుతూ మతిస్థిమితం లేకుండా ప్రవర్తిస్తున్నాడని కుటుంబీకులు తెలిపారు. మృతుడికి భార్య కొడుకు ఉన్నారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఖమ్మం తెలంగాణ భవన్ లో మీడియా సమావేశంలో పాల్గొన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**ఖమ్మం,ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):** ఖమ్మం లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాల్గొనారు.ఈ కార్యక్రమం లో ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ ను విజయవంతం చేసిన పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలియజేసారు.కని వీని ఎరుగని రీతిలో సభ జరిగిందని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున సభకు హాజరైయారని వారు పేర్కొన్నారు.మొన్నటిదాకా నల్లబైరొండు డిగ్రీలు దాటినా ఎండ తీవ్రత నిన్న తగ్గడంతో వాతావరణం కూడా సభకు సహకరించిందని హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగం కోసం ఎందరో ఎదురు చూసారని ఈ ప్రసంగం లో అని విషయాలను క్షిప్తంగా తెలియజేశారని పేర్కొన్నారు. రాబోయే రోజులో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారు తెలియజేసారు.ఈ సమావేశం లో మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య,మదన్ లాల్,మాజి చైర్మెన్లు లింగాల కమల్ రాజ్,కొండబాల కోటేశ్వర్ రావు, కూరాకుల నాగభూషణం,నాయకులు బెల్లం వేణు, తిరుమల రావు, ఎండీ మాక్బుల్,గుండ్లపల్లి శేషగిరి రావు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ పగటి కలలు కనొద్దు

**సంగిశెట్టి క్రిస్టఫర్ టి యు జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**వలిగొండ,ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**వరంగల్లో నిర్వహించిన సభలో కెసిఆర్ పగటి కలలు కంటున్నాడని ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఉద్యమ నాయకుడిని అని చెప్పుకుంటున్న కేసీఆర్ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను ఎక్కడికి పంపావని ప్రశ్నించారు.రాష్ట్ర సాధనలో బలిదానాలు త్యాగాలు లేనిదే నీవు ఒక్కడివే రాష్ట్రాన్ని సాధించావా చెప్పాలని క్రిస్టఫర్ డిమాండ్ చేశారు. కనీసం సభలో కూడా ఉద్యమకారుల ఉసే ఎత్తని నీకు రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు.నేను ఇప్పటికీ టీఆర్ఎస్ కార్యకర్త అనిఅన్నారు.ఉద్యమకారుల ప్రకటన చేస్తే నాలాంటి ఉద్యమకారులు మళ్లీ పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని క్రిస్టఫర్ ఆవేదన వ్యక్తం చేశారు.నీ పార్టీ పగటి కలలు మానుకొని ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు.

# కొనుగోలు వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబర్ లో వ్యవసాయ, కో ఆపరేటివ్, సివిల్ సప్లై, మార్కెటింగ్ శాఖ అధికారులతో ధాన్యం తరలింపు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వడ్లు ఎన్ని, మిల్లులకు, గోదాములకు తరలించింది ఎన్ని, ఇంకా కొనుగోలు కేంద్రాల్లో లోడింగ్ కావాల్సినవి ఎన్ని అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలు పడుతున్నందున రైతులు ఇబ్బందులు పడకుండా రవాణా కాంట్రాక్టర్లు ఎప్పటికప్పుడు లారీలు పంపించాలని అలసత్వం చేసే కాంట్రాక్టర్ల అనుమతి రద్దు చేసి ఇతరులకు ఇవ్వాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ను ఆదేశించారు. గోపాల్ పేట, పెద్ద మందడి, పొల్కేపాడు కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తరలించేందుకు సిద్ధంగా ఉందని వడ్లు తరలించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మిల్లుకు, గోదాముకు సన్న వడ్లు, దొడ్డు వడ్లు 60:40 నిష్పత్తిలో పంపించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి బి. రాణి, సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్ళీ గెలవ గలరా పల్లా?

- టీడీపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా పై రగులుతున్న "తెలుగు శక్తి -
- మీడియా సమావేశంలో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ధ్వజం



**విశాఖపట్నం,ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**తనపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ రగిలిపోతున్నారు.ముఖ్యంగా తను వైసిపి కోవర్టునని.. పల్లా శ్రీనివాస రావు అనుచరుడు చేసిన ఆరోపణ పట్ల తీవ్రంగా స్పందిస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కూడా బి.వి.రామ్ కలుసుకున్న సంగతి తెలిసిందే. ఇదే క్రమంలో సోమవారం ఉదయం ఆయన వీ.జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పదవికి పల్లా రాజీనామా చేసి మళ్ళీ పోటీ చేయాలని.. తాను కూడా నామినేషన్ వేసి అమెరికా వెళ్లి పోతానని తెలిపారు. ఆ పరిస్థితిలో అయినా గెలవ గలరా అని రామ్ సవాల్ చేశారు. పల్లా శ్రీనివాస్ అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ గాజువాక ప్రాంత వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ కాకుండా జనసేనలోకి వెళ్లడం సిగ్గుచేటన్నారు. గత వైసిపి అరాచక పాలన అత్యంత దుర్మార్గంగా కొనసాగిందన్నారు.ఎంత దారుణం అంటే ఇళ్ల కూల్చివేతలకు కనీసం సమయం కూడా ఇవ్వలేదన్నారు.ఇదే క్రమంలో అప్పట్లో.. మాజీ మేయర్, సీనియర్ నాయకుడు సబ్బం హరి నివాసాన్ని, ప్రపంచ ప్రఖ్యాతి చెందిన గీతం విశ్వవిద్యాలయంలో కొంత భాగాన్ని, గాజువాకలో పల్లా శ్రీనివాస రావుకు చెందిన భవంతిని కూడా అధికారులు నేలమట్టం చేశారన్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పల్లా శ్రీనివాస రావు ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారన్నారు. ముఖ్యంగా అప్పటి కోడిగుడ్ల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కనుసన్నల్లో.. పల్లా శ్రీనివాస రావు తమ నిర్మాణాన్ని కోల్పోయినప్పటికీ.. గుడివాడ అక్రమాలను పల్లా శ్రీనివాస రావు ప్రోత్సహిస్తున్నారన్నారు. ఇదే క్రమంలో గుడివాడ అమర్నాథ్ పారిశ్రామిక ప్రాంతంలో నిర్మిస్తున్న అక్రమ భవన నిర్మాణాన్ని తక్షణమే కూల్చకుండా.. పల్లా శ్రీనివాస రావు ఎందుకు మౌనం వహిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు.ఈ చర్యలను బట్టి తాను వైసిపి కోవర్టునో లేక తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు వైసిపి కోవర్టు గా వ్యవహరిస్తున్నారో ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు.ఇలాంటి స్వార్థపూరితమైన,అసమర్ధ వ్యక్తిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగడానికి ఎంత మాత్రం అర్హత లేదన్నారు.కనీసం మీడియా ముందు గట్టిగా వాయిస్ వినిపించడం చేతగాని పల్లా శ్రీనివాసరావు ను తక్షణమే పార్టీ అధ్యక్ష స్థానం నుంచి తొలగించాలని ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

**త్వరలోనే కోవర్టుల ఏరివేత**

తెలుగుదేశం పార్టీలోనే ఉంటూ వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న పల్లా శ్రీనివాస రావు లాంటి కోవర్టులను ఏరివేసేందుకు తెలుగు శక్తి రంగం సిద్ధం చేసిందన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో తెలుగు శక్తి కోఆర్డినేటర్లను నియమిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులతో పాటు.. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వారిని, వైసీపీకి కొమ్ముకాసే వారిని కోఆర్డినేటర్లు గుర్తిస్తారన్నారు. వారు సమర్పించే నివేదికల ఆధారంగా తెలుగు శక్తి ముందుకు వెళుతుందని బి.వి.రామ్ స్పష్టం చేశారు.

**కార్పొరేటర్ భర్త బెదిరిస్తున్నారు**

ఇది ఇలా ఉండగా మీడియా సమావేశంలో చిన్ని వరలక్ష్మి అనే మహిళ మాట్లాడుతూ.. మధురవాడ లో తాము 40 ఏళ్ళ నుంచి వ్యాపారం చేస్తున్నామన్నారు. అయితే రమణాజీ అనే వ్యక్తి కంటైనర్ తీసేయమని బెదిరిస్తున్నారని అన్నారు. అతనికి కార్పొరేటర్ పిల్లా మంగమ్మ భర్త వెంకట రావు వత్తాసు పలుకుతూ.. సెటిల్మెంట్ చేసుకోవాలని ఒత్తిడి తీస్తున్నారని పేర్కొన్నారు.



# కవులు సమాజాన్ని చైతన్యపరిచే రచనలు చేయాలి

- కవి శివ రాజ లింగం పుస్తకాల ఆవిష్కరణ
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**కవులు సమాజాన్ని చైతన్య పరిచే రచనలు చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తికి చెందిన ప్రముఖ పద్య కవి ఆకుల శివరాజలింగం రచించిన కొన్ని పుస్తకాలు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చదివి పరవశించి ఆనందంతో కవిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సాహిత్యం సమాజ హితాన్ని కోరుతుంది కాబట్టి కవులు సమాజాన్ని చైతన్య పరిచే రచనలు చేయాలని కోరారు. ఆకుల శివరాజలింగం దాదాపు మూడున్నర దశాబ్దాలపాటు హిందీ భాషోపాధ్యాయులుగా పనిచేశారని తన విశ్రాంత సమయంలో అటు విద్యార్థులకు ఉపయోగపడే రచనలే గాక తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలలో చక్కటి రచనలు చేశారని కొనియాడారు. సంగీతంలోను మంచి ప్రవేశమున్న ఆయన పలు భజన కీర్తనలు, హరికథలు రాసి తెలంగాణ వాగ్గేయకారుడుగా బెంగుళూరు తెలుగు సంఘం వారిచే అవార్డ్ ను అందుకున్నారని తెలిపారు. ఆకుల శివరాజలింగంను స్ఫూర్తిగా తీసుకొని వర్తమాన కవులు రచనలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, ఉమామహేశ్వర భజన మండలి సభ్యులు, టి వెంకట్ రాములు, వై నగేష్ యాదవ్, నరేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతిలో ప్రతీ భూ సమస్యకు
# శాశ్వత పరిష్కారం

- నాలుగు గోడల మధ్య స్వార్థ పూరితంగా తెచ్చిన చట్టం కాదు
- భూ భారతి రైతులకు శ్రీరామరక్ష
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- అశ్వారావు పేటలోని శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు

**ఖమ్మం,ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**భూ భారతి చట్టంలో ప్రతీ భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని... ధరణిలా ఇది నాలుగు గోడల మధ్య తెచ్చిన స్వార్ధ పూరిత చట్టం కాదని.... రైతులకు భూ భారతి చట్టం శ్రీరామ రక్ష అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.భూ భారతి 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ చట్టం చేసేముందు రైతుల కష్టం గురించి ఆలోచించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామన్నారు.ఆ కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకొని రైతులకు శ్రీరామరక్షలా నిలిచే విధంగా భూభారతి 2025 చట్టాన్ని రూపొందించామని తెలిపారు. గతంలో నాలుగు గోడల మధ్య స్వార్ధపూరితంగా తయారుచేసిన ధరణి చట్టానికి మూడేళ్లు గడిచినా నియమనిబంధనలు రూపొందించలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు మండలాల్లో తొలివిడత ప్రయోగాత్మకంగా అమలు చేసి అన్ని వివరాలు ,దరఖాస్తులు సేకరిస్తున్నామని,జూన్ 2 నాటికి వీలైనన్ని సమస్యలు పరిష్కరించి,అర్హులైన వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను పట్టాలుగా అందజేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి మండలాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు వివరించారు.భూ యజమానులకు న్యాయం జరిగేలా తహశీల్దార్ మొదలు కొని సీసీఎల్ఎ వరకు ఐదంచెల వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. సీసీఎల్ఎ వద్ద కూడా న్యాయం జరగలేదని భావిస్తే ట్రిబ్యునల్ ను ఆశ్రయించవచ్చన్నారు.ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా అవసరమైనన్ని ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.రాష్ట్రంలో వచ్చేనెల 10వ తేదీకల్లా రెవెన్యూ ,గ్రామ పరిపాలనాధికారులు ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తప్పుచేసే అధికారులపై చర్యలకు వెనుకాడబోమని స్పష్టం చేశారు.గతంలో రైతు బంధు కోసం గులాబీ రంగు కార్యకర్తలకు భూమి లేకపోయినా పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారని, సక్రమంకాని అటువంటి అక్రమాలపై చర్యలు తప్పవని హెచ్చరించారు.రైతులకు మరిన్ని సేవలు అందేలా రెవెన్యూ వ్యవస్థ పనిచేస్తుందని ఏ పార్టీ కార్యకర్త అనే పక్షపాతం లేకుండా ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు చట్టం ఒక చుట్టంలా ఉపయోగపడేలా చూస్తామని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్, సిఐ



**శంకర్ పల్లి ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపూర్ వార్డులో సోమవారం ఎస్ జిపి విలేజ్ ప్రీమియర్ లీగల్ సీజన్ వన్ క్రికెట్ టోర్నమెంట్ ను మున్సిపల్ కమిషనర్ యోగేష్, సిఐ శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి బ్యాటింగ్ చేసి యువకులను ఉత్సాహపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ గెలుపోటములను పక్కనపెట్టి యువకులు క్రీడల్లో రాణించాలని గెలిస్తే గర్వం, ఓడితే నిరాశ పడకూడదు అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు ప్రసాద్(బిట్టు), హరీష్ రెడ్డి లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బొడ్డు లావణ్య శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు పాపిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, నందు, శివకుమార్, రాజు, శ్రీనివాస్, మల్లేష్, ప్రతాప్, వెంకటేష్, మోహన్, శ్రీధర్, రవి తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని
# విజయవంతం చేయండి

- పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప
- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ

**చేవెళ్ల ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని అనేక్స్ గ్లాస్ కంపెనీ దగ్గర మండల ప్రధాన కార్యదర్శి డప్పు శివయ్య అధ్యక్షతన 139వ మే డేకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ హాజరై మే డేకు సంబంధించిన గోడ పత్రికను కార్మికులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులపై దాడు మొదలు పెట్టారని పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను నాలుగు కోడ్ లుగా చేసి కార్మికులకు తీవ్రమైన అన్యాయాన్ని చేశాడు అని ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులు ఐక్యమత్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని 139వ మే డే ను ఘనంగా నిర్వహించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. 8 గంటల పని దినాలను సాధించుకున్న రోజును మేడేగా జరుపుకుంటామని ఇది కార్మికుల పండుగ అని నాలుగు కోట్లు అమల్లోకి రావడం వల్ల 8 గంటల పని విధానం పోయి 12 గంటల పని విధానము కొన్ని రాష్ట్రాల్లో అమల్లోకి వచ్చిందని దీనివల్ల కార్మికులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్లాస్ కంపెనీ కార్మికులు పురుషోత్తం, శేఖర్, ఇంద్రారెడ్డి, నరసింహులు, ఐలయ్య, లింగం గౌడ్, సురేష్, రమేష్, శ్రీకాంత్, అభి తదితరులు పాల్గొన్నారు.




# నల్లవగు రెసిడెన్షియల్ హాస్టల్ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం

**సంగారెడ్డి ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):** మార్చి నెలలో ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం తో 9 వ తరగతి చదువుతున్న బాలుడు మరణించారు. చనిపోయిన కుటుంబానికి కాంట్రాక్ట్ ఉద్యోగం ఇస్తానని హామీ ఇచ్చిన నారాయణ ఖేడ్ రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ స్పందించక పోవడంతో సోమవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కు కలసి సమస్య ను తెలియచేయడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ స్పందించి వెంటనే ఆర్డిఓ తో మాట్లాడి రెండు రోజులలో పూర్తి సమాచారం అలాగే ఉద్యోగం కోసం పనులు మొదలు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిఎంసి మెంబర్ కాశపాగ ఇమ్మయ్య, పంబాల దుర్గాప్రసాద్, అడ్వైకెట్ అలిగే జీవన్ తదితరులు పాల్గొన్నారు.



# శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో మేడే పోస్టర్ ఆవిష్కరణ

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**శంకర్ పల్లి ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):** శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే పోస్టర్లను విడుదల చేయడం చెసారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని కారల్ మార్క్స్ చెప్పిన సిద్ధాంతం ప్రకారం ప్రపంచ కార్మికులందరూ ఏకమై పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. మన దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువస్తున్నారని స్వాతంత్రం కంటే ముందు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని దీని ద్వారా కార్మికుల హక్కులు నొక్కి వేస్తున్నారని అన్నారు. ఎనిమిది గంటల పని విధానం కోసం కొంతమంది కార్మికులు ప్రాణ త్యాగం చేశారని కానీ నేటి మన పాలకులు ఎనిమిది గంటల పని విధానానికి బదులు 12 గంటలకు పొడగిస్తున్నారని ఇది కార్మికులను బానిసత్వంలోకి నెట్టడమే అని అన్నారు రాబోయే రోజులలో మేడే స్ఫూర్తితో పాలకవర్గాలపై అనేక పోరాటాలు చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు బిసొల్లా రమేష్ ఉపాధ్యక్షులు సత్యం, మోహన్ కోశాధికారి రాములు, బుచ్చయ్య రవి, నరసింహులు, రామచందర్, మానయ్య, శ్రీకాంత్, కన్నా, కిష్టయ్య, అజీమ్ పాషా, తదితరులు పాల్గొన్నారు





## రైతులకు భవిష్యత్తు భరోసాగా
# ఆయిల్ ఫామ్ తోటల సాగు

**కమలాపూర్ ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గూడూర్ విలేజ్ రైతు వేదికలో కేన్ బయోసైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ తోటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి మధులిక, డిస్టిక్ మేనేజర్ రంజిత్ కుమార్, సైంటిస్ట్ రాజశేఖర్ రెడ్డి, కేవన్ బయోసైన్సెస్ జిఎం హేమంత్ కుమార్ పాల్గొని ఆయిల్ ఫామ్ రైతులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ ఆఫీసర్ మధులిక మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులు ఆందోలన పడాల్సిన అవసరం లేదని భవిష్యత్తులో ఆయిల్ ఫామ్ 100% భరోసా కల్పిస్తుందని తెలిపారు. కేన్ బయో సెన్సెస్ డిస్టిక్ మేనేజర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. ఇంకా విస్తీర్ణం పెంచేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు. సాగు చేసే రైతులకు ఆయిల్ ఫామ్ టన్నుకు ధర రూ.21,000 ఉంది అని తెలిపారు. ప్రస్తుతానికి రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ గెలల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, మరొకటి ఎల్కతుర్తి మండలంలోని బావపేట్ గ్రామంలో ఆయిల్ ఫామ్ గెలల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలోనే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని కూడా ములుగులో నిర్మిస్తామని తెలిపారు. ఎరువుల నీటి యజమాన్య పద్ధతులపై అవగాహన సైంటిస్ట్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు ఆయిల్ ఫామ్ తోటలకు తీసుకోవాల్సిన యజమాన్య పద్ధతులు డ్రిప్పు ద్వారా ఎరువులు పంపే విధానాన్ని రైతులకు వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు చట్టబద్ధతతో కూడుకున్నదని రైతులు సందేహ పడాల్సిన అవసరం లేదన్నారు. మంచి యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి మధులిక, కేన్ బయో సైన్స్ ప్రతినిధి హేమంత్ కుమార్, డిస్ట్రిక్ట్ మేనేజర్ రంజిత్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ మహిపాల్ ఏఈఓ ప్రశాంత్ లతో పాటు పలువురు ఆయిల్ ఫామ్ రైతులు పాల్గొన్నారు.

# ఎసిబి వలలో శామీర్‌పేట ఎస్ఐ

**శామీర్‌పేట ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**



లంచం తీసుకుంటున్న పోలీస్ అధికారిని ఎసిబి అధికారులు పోలీస్ స్టేషన్లోనే రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఎసిబి డిఎస్పి శ్రీధర్ వివరాలను వెల్లడించారు. ఈ నెల 20న నూనె విక్రయంపై నమోదైన చీటింగ్ కేసు నుంచి స్టేషన్ బెయిల్ ఇచ్చి తప్పించేందుకు శామీర్ పేట ఎస్ఐ పరశురాం నాయక్‌ను బాధితులు సంప్రదించారు. తనకు రూ.2 లక్షలు లంచం ఇవ్వాలని బాధితులను ఎస్ఐ డిమాండ్ చేశాడు. ఈ నెల 21న రూ. 2 లక్షలను బాధితులు తీసుకువచ్చి ఎస్ఐని కలవగా కారులో పెట్టాలని సూచించాడు. మరుచటిరోజు అందులో డబ్బులు తక్కువగా ఉన్నాయని, అదనంగా మరో రూ.25 వేలు కావాలని డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. వారి అధికారుల సూచనల మేరకు బాధితుడు రూ.22 వేలను ఎస్ఐతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. సోమవారం శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌కు బాధితుడు వచ్చి ఎస్ఐని కలిసాడు. తన ఛాంబర్‌లో ఉన్న చెత్త బుట్టలో డబ్బులను వేయాలని ఎస్ఐ సూచించాడు. వెంటనే ఎసిబి సిటీ రేంజ్ యూనిట్ 2 అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎస్ఐని ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. కాగా, ఈ కేసులో ఎంతమందికి ప్రమేయం ఉందన్న కోణంలో విచారిస్తున్నామని తెలిపారు.

# ప్రధానితో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కీలక భేటీ..

- ఉత్కంఠ రేపుతున్న చర్చలు
- భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తున్నట్లు సమాచారం

**నేషనల్ బ్యూరో ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):** పహల్గాం ఉగ్రదాడి తరువాత భరత ప్రభుత్వం పాకిస్తాన్ పై ప్రతీకార చర్యలు తీసుకుంటుంది. సోమవారం ప్రధాని మోడీతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ భేటీ అయ్యారు. ఢిల్లీలో ప్రధాని నివాసంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కీలక అంశాలపై చర్చిస్తున్నారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తున్నట్లు సమాచారం. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడి జరుగుతున్న పాక్ సైన్యం కాల్పులపై సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్.. రాజ్‌నాథ్‌సింగ్‌తో చర్చించారు. ఒక్కరోజు భేటీ తర్వాత రాజ్‌నాథ్ సింగ్.. ప్రధానిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. భద్రతా సిబ్బంది సంసిద్ధత గురించి ప్రధానికి రాజ్‌నాథ్‌సింగ్ వివరించనున్నారు. పాకిస్థాన్‌ను ఎదుర్కోవడానికి సైన్యం తీసుకున్న కీలక నిర్ణయాలను మోడీకి వివరించనున్నారు. గత నాలుగు రోజులుగా పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. పదే పదే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ పాక్ దళాలు కాల్పులకు తెగబడుతున్నాయి. భారత సైన్యం సమర్థవంతంగా ఎదుర్కొంటూ తిప్పికొడుతున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై చర్చిస్తున్నారు. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాక్‌తో భారత్ సంబంధాలు దెబ్బతిన్నాయి. భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాలు నిలిపివేసింది. అంతేకాకుండా పాకిస్థానీయుల వీసాలను రద్దు చేసింది. అలాగే అటారీ సరిహద్దు మూసివేసింది. తాజాగా పాక్‌కు సంబంధించిన 16 యూట్యూబ్ ఛానళ్లపై నిషేధం విధించింది. ఇలా ఒక్కొక్కటిగా భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇక ఉగ్రదాడులకు పాల్పడ్డ నిందితుల సమాచారం అందిస్తే రూ.20లక్షల రివార్డ్ ప్రకటించింది. గత మంగళవారం జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల కొద్ది గాయపడ్డారు. మృతుల్లో ఎక్కువగా కొత్తగా పెళ్లైన వారు ఉండడం బాధాకరం.



# హైదరాబాద్‌లో భూదాన్ కేసు

- పాతబస్తీలో ఈడీ సోదాల కలకలం
- హైదరాబాద్ పాతబస్తీ యాకుత్‌పురా, సంతోష్‌నగర్‌లో ఈడీ సోదాలు
- భూదాన్ భూముల కేసు దర్యాప్తులో భాగంగా తనిఖీలు
- సుకూర్, షర్ఫన్ సహా నలుగురి నివాసాలపై ఈడీ దాడులు
- ఈఐపీఎల్ సంస్థకు సుకూర్ బినామీ అని ఈడీ ఆరోపణ
- గతంలో ఈ కేసులో కలెక్టర్, తహసీల్దార్‌ను విచారించిన ఈడీ

**హైదరాబాద్ ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**

భూదాన్ భూముల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ ప్రాంతంలో ఈడీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. యాకుత్‌పురా, సంతోష్‌నగర్ పరిసర ప్రాంతాల్లోని కొన్ని నివాసాల్లో ఈ సోదాలు జరిగింది. భూదాన్ భూముల వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన ఈఐపీఎల్ సంస్థ లావాదేవీలపై ఈడీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఈ సంస్థ పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కూడా భూములు విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈఐపీఎల్ సంస్థకు సుకూర్ అనే వ్యక్తి బినామీగా వ్యవహరించాడనే అనుమానంతో ఈడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సుకూర్‌తో పాటు అతని బంధువు షర్ఫన్, మరో ఇద్దరు వ్యక్తుల ఇళ్లలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో భాగంగా ముఖ్యమైన పత్రాలు, లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను ఈడీ అధికారులు సేకరిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఇదే కేసులో గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన అమోయ్ కుమార్‌ను, మహేశ్వరం తహసీల్దార్‌ను కూడా ఈడీ అధికారులు విచారించారు.





# కమాన్ పూర్ మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే.

- పలు కుటుంబాలను పరామర్శించిన పుట్ట మధుకర్.
- కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి ఇంట్లో తేనిటీ విందుకు హాజరు.

**మంథని, పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):** కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పర్యటించారు. జూలపల్లి గ్రామానికి చెందిన కమాన్ పూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, నమస్తే తెలంగాణ రిపోర్టర్ బండ సాయిశంకర్ నివాసంలో తేనేటి విందులో పాల్గొన్నారు. అనంతరం జూలపల్లి గ్రామానికి చెందిన మిడిదొడ్డి మనోహర్ ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించారు. అదే గ్రామంలో మద్దూరి రమేష్, చొప్పరి లక్ష్మి, తుంగపిండి విష్ణు లు ఇటీవలే మరణించగా వారి చిత్రపటాలకు పూలు వేసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్ట మధూకర్ వెంట మండల బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్మూర్ లోని సిద్దుల గుట్టపై
# చిరుత పులి సంచారం..

**ఆర్మూర్ ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నవనాథ సిద్దుల గుట్టపై చిరుత పులి సంచరిస్తున్నట్లు వీడియో సోషల్, పలు మాధ్యమాల్లో మీడియాలో పలు గ్రూపుల్లో సోమవారం సాయంత్రం నుంచి వైరల్ అవుతుంది. గత నెల క్రితం సిద్దుల గుట్ట ఆలయ కమిటీ సభ్యులతో, పాటు భక్తులకు సిద్దులగుట్ట పైన చిరుత పులి సంచరిస్తున్నట్లు కనపడినట్లు అప్పట్లో కొందరు వాపోయారు. ప్రత్యేకంగా సోమవారం సిద్ధిరగుట్ట పైన ప్రత్యేక పూజలు అభిషేకాలు విశేషంగా జరుగుతుంటాయి. ఈ నేపథ్యంలో సోమవారం రోజు సిద్దుల గుట్టకు భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం సిద్దుల గుట్ట ఘాట్ రోడ్డు గుండా సిద్దుల గుట్టకు వెళుతున్న భక్తులకు గుట్టలోని కొండలపైన చిరుత అటువైపుగా వెళుతుండడంతో వారు వారి సెల్ ఫోన్ లో వీడియో తీసి ఆ విషయాన్ని సిద్దుల గుట్ట పైన గల భక్తులకు సమాచారం ఇచ్చారు. దీంతో సిద్దుల గుట్ట పైన గల భక్తులందరూ గుట్టపైన పులి సంచారంతో ఎవరికివారుగా తీవ్ర భయాందోళన వ్యక్తం చేశారు. దీంతో ఆ భక్తులు తీసిన వీడియో నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్ లోని ప్రఖ్యాతిగాంచిన నవనాథ సిద్దుల గుట్టపై చిరుత పులి పులి సంచారం సంఘటన సోషల్ మీడియాలో జోరుగా వైరల్ అవుతుంది. దీంతో ఆలయ కమిటీ సభ్యులు ఆర్మూర్ సిద్దుల గుట్ట పైన చిరుత పులి సంచారం జిల్లాలోని ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. నవరాత సిద్దుల గుట్ట పైన గల సిద్దేశ్వరుని సందర్శించే భక్తులందరూ గుట్ట పైకి ఎక్కే క్రమంలో జాగ్రత్తగా ఉండాలని నవనాథ సిద్దుల గుట్ట ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# భూమి పట్టా కోసం.. యువకుడి వినూత్న నిరసన!


**చెట్టుకు తలకిందులుగా వేలాడుతూ నిరసన**



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):** తన భూమిని పట్టా భూమిగా మార్చాలంటూ ఓ యువకుడి చేపట్టిన వినూత్న నిరసన సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. చెట్టుకు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని మంగళపల్లి గ్రామం వుల్లింతల జీవన్ తన భూమిని పట్టా భూమిగా మార్చాలని వందకు పైగా దరఖాస్తులు పెట్టుకున్నాడు. అధికారులు స్పందించకపోవడంతో తన భూమిలోని వేప చెట్టుకు ఆర్జీ కాపీలు అంటించి చెట్టు కొమ్మకు తలకిందులుగా వేలాడుతూ నిరసన వ్యక్తం చేశాడు. ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాసి తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశాడు. ఇప్పుడు ఈ నిరసన వైరల్ గా మారింది. బాధితుడు వుల్లింతల జీవన్‌కు తన తండ్రి నుంచి వారసత్వంగా కొంత వ్యవసాయ భూమి సంక్రమించింది. ఈ భూమిని జీవన్ తండ్రి సుమారు 20 ఏళ్ల క్రితం మరొక వ్యక్తి నుంచి చట్టబద్ధంగా కొనుగోలు చేసి, అప్పటి నుంచి సాగు చేసుకుంటున్నారు. ఈ భూమికి సంబంధించి కొత్త, పాత పాస్ పుస్తకాలు, టైటిల్ డీడ్, పహానీ పత్రాలు వంటి అన్ని రికార్డులు తమ వద్ద ఉన్నాయని జీవన్ చెబుతున్నారు. అయితే గతంలో జరిగిన రెవెన్యూ రికార్డుల నమోదు ప్రక్రియలో పొరపాట్ల కారణంగా, ఈ భూమి సర్వే నంబర్ సీలింగ్ భూములలో నమోదైందని జీవన్ వాపోయాడు. దీని కారణంగా ప్రస్తుతం అధికారులు ఈ భూమిని నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చారని తెలిపారు. అసలు సీలింగ్ హోల్డర్ రెండు వేర్వేరు సర్వే నంబర్లతో రిజిస్ట్రేషన్ చేయించి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించారని, దీనికి సంబంధించిన ఆధారాలు కూడా తన వద్ద ఉన్నాయని ఆయన తెలిపారు. సమస్య పరిష్కారం కోసం ఏడాది కాలంగా తాను ఎమ్మార్వో, ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నానని, వందకు పైగా వినతి పత్రాలు సమర్పించినా ఎటువంటి పురోగతి లేదని జీవన్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయానికి కూడా పలుమార్లు లేఖలు రాసినా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. ఈ క్రమంలోనే, తన గోడును అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేసేందుకు వినూత్న నిరసనకు దిగినట్లు తెలిపారు.

# తహవ్వుర్ హుస్సేన్ రాణాకు మరో 12 రోజుల పాటు కస్టడీ

**నేషనల్ బ్యూరో ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**





ముంబయి ఉగ్రదాడి కేసులో ప్రధాన సూత్రధారి తహవ్వుర్ హుస్సేన్ రాణా ఎన్ఐఏ కస్టడీని సోమవారం దిల్లీ కోర్టు పొడిగించింది. దాంతో మరో 12 రోజులు అతడు దర్యాప్తు సంస్థ కస్టడీలో ఉండనున్నాడు. ఇదివరకు విధించిన 18 రోజుల కస్టడీ గడువు ముగియడంతో ఈ రోజు రాణాను కోర్టుముందు హాజరుపర్చారు. అతడి ముఖం కనిపించకుండా కవర్ చేసి, కట్టుదిట్టమైన భద్రత నడుమ న్యాయస్థానానికి తీసుకువచ్చారు. ఎన్ఐఏ అదుపులో ఉన్న రాణాను ఇటీవల ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు విచారించారు. ఈ విచారణకు అతడు సహకరించకుండా.. తప్పించుకునే రీతిలో సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. ముంబయి ఉగ్రదాడులతో తనకు ఎలాంటి సంబంధం లేదని విచారణలో భాగంగా రాణా వెల్లడించినట్లు తెలుస్తోంది. తహవ్వుర్ రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. 26/11 ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి. ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్నాడన్న ఆరోపణలపై 2009లో అరెస్టయ్యాడు. అమెరికా జైల్లో శిక్ష అనుభవించిన అతడిని అప్పగింత ప్రక్రియలో భాగంగా భారత్‌కు తీసుకువచ్చిన సంగతి తెలిసిందే.

# రాష్ట్రపతి భవన్ లో ఘనంగా పద్మ అవార్డుల ప్రదానోత్సవం

- వైద్యరంగంలో దువ్వూరి నాగేశ్వర్‌రావుకు పద్మభూషణ్ ప్రదానం
- పద్మభూషణ్ అవార్డు అందుకున్న నటుడు బాలకృష్ణ

**నేషనల్ బ్యూరో ఏప్రిల్ 28(ప్రజాక్షేత్రం):**





పలు రంగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖులకు సోమవారం రాష్ట్రపతి భవన్‌లో పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్రపది ద్రౌపది ముర్ము అవార్డులను ప్రదానం చేశారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి కేంద్ర ప్రభుత్వం జనవరిలో పద్మ అవార్డులను ప్రకటించిన విషయం తెలిసిందే. 139 మందికి కేంద్ర ప్రభుత్వం పురస్కారాలను ప్రకటించింది. ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషన్, 113 మందికి పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. వైద్యరంగంలో దువ్వూరి నాగేశ్వర్‌రావుకు పద్మభూషణ్, ప్రజా వ్యవహారాల కేటగిరిలో మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ తెలంగాణ నుంచి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సోమవారం రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా దువ్వూరి నాగేశ్వర్‌రావు పద్మభూషణ్ అవార్డును అందుకున్నారు. అలాగే, చిత్ర పరిశ్రమ నుంచి నందమూరి బాలకృష్ణ, తమిళ నటుడు అజిత్ కుమార్, అరిజిత్ సింగ్‌తో పాటు పలువురు ప్రముఖులు రాష్ట్రపతి నుంచి పద్మ అవార్డులను అందుకున్నారు.

## సరైన ప్రేమ పొందడానికి ఎన్నోసార్లు విఫలమయ్యా..



గబ్బర్ సింగ్, రేసు గుర్రం తదితర తెలుగు చిత్రాల్లో నటించిన హీరోయిన్ శ్రుతిహాసన్ తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను పంచుకున్నారు. తల్లిదండ్రుల విడాకులు, కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న అవమానాలతోపాటు రిలేషన్‌షిప్ గురించీ మాట్లాడారు. తన గత ప్రేమ కథలను బహిర్గతం చేశారు. సరైన ప్రేమను పొందడంలో తాను ఎన్నోసార్లు విఫలమయ్యానని చెప్పారు. "జీవితంలో ఇలాంటి పని ఎందుకు చేశానా.. అని బాధపడిన సందర్భాలు పెద్దగా ఏమీ లేవు. కానీ, నాకెంతో ఇష్టమైన వారిని కొన్నిసార్లు బాధపెట్టాను. అనుకోకుండా అది జరిగినప్పటికీ.. అలా చేయకుండా ఉండాల్సిందనే భావన ఎప్పటికీ ఉంటుంది. జీవితాంతం వారికి క్షమాపణలు చెబుతూనే ఉంటా. జీవితంలో ప్రతి ఒక్కరికీ ఒక విఫల ప్రేమగాథ ఉంటుంది. మాజీ భాగస్వామి వల్ల మనం ఎన్నో విషయాలు అర్థం చేసుకుంటాం. నాక్కూడా అలాంటి బ్రేకప్ స్టోరీలు ఉన్నాయి. బ్రేకప్ అయ్యాక దాని గురించి ఎక్కువగా ఆలోచించకుండా ఉంటా. నా లవ్‌స్టోరీలను ఉద్దేశించి చాలామంది మాట్లాడుతుంటారు. 'ఇతడు ఎన్నో బాయ్‌ఫ్రెండ్?' అని అడుగుతుంటారు. వాళ్లకు అర్థం కాని విషయం ఏమిటంటే.. వారి దృష్టిలో అది కేవలం నంబర్ మాత్రమే.. కానీ, నాకు అలా కాదు. నేను కోరుకున్న ప్రేమను పొందడంలో అన్నిసార్లు విఫలమవుతున్నానని అర్థం. అది నన్ను బాధ పెడుతుంది. ఎందుకంటే నేనూ మనిషినే కదా" అని శ్రుతి హాసన్ చెప్పారు. బ్రేకప్ అయినంత మాత్రాన ఆ వ్యక్తిని తాను తప్పుపట్టనని చెప్పారు. మనిషి మారడం సహజమన్నారు. రిలేషన్‌షిప్‌లో తాను నిజాయతీగా ఉంటానని తెలిపారు.



## అదేంటో స్క్రీన్ పైనే చూడాలి..!

కెజిఎఫ్ సినిమాలతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ శ్రీనిధి శెట్టి. ఇప్పుడు టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన హిట్: ది థర్డ్ కేస్ సినిమాలో శ్రీనిధి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో శ్రీనిధి మీడియాతో మాట్లాడి పలు విషయాలను షేర్ చేసుకుంది. కెజిఎఫ్, కెజిఎఫ్2, ఇప్పుడు హిట్3 మూడూ సినిమాలూ హింసతో కూడుకున్నవేనని, కానీ తాను మాత్రం చాలా సాఫ్ట్ అని, వయొలెన్స్ ను తాను వద్దనుకున్నా, వయొలెన్స్ తనను వద్దనుకోవడం లేదని, అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని, అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. ఈ సినిమా కథ విన్నప్పుడే యాక్షన్ సినిమా అని అర్థమైందని, అప్పుడే ఈ సినిమాకు ఏ సర్టిఫికేట్ వస్తుందని అర్థమైందని, ఈ విషయంలో నానితో ఏ సర్టిఫికేట్ మూవీ చేయడానికి నీకు 16 ఏళ్లు పట్టింది కానీ నేను నాలుగో సినిమాతోనే ఈ ఫీట్ ను సాధించానని చెప్తుంటానని శ్రీనిధి తెలిపింది. అయితే అందరూ అనుకున్నట్టు ఇది కేవలం యాక్షన్ సినిమా మాత్రమే కాదని శ్రీనిధి ఈ సందర్భంగా క్లారిటీ ఇచ్చింది. హిట్3 లో క్రైమ్, ఇన్వెస్టిగేషన్, డ్రామా, యాక్షన్, లవ్, అన్నీ ఉంటాయని, కాకపోతే యాక్షన్ కొంచెం ఎక్కువగా ఉంటుందని, వయొలెంట్ గా ఉండే అర్జున్ సర్కార్ ను కూల్ చేసే భార్య, ప్రేయసి మృదుల క్యారెక్టర్ లో తాను కనిపిస్తానని, సినిమాలో అర్జున్, మృదుల మాట తప్పించి ఇంకెవరి మాటా వినడని, అందుకే కథలో అవసరమైన ప్రతీ చోటా తన పాత్ర కనిపిస్తుందని, దాంతో పాటూ తన క్యారెక్టర్ కు మరో ఇంట్రెస్టింగ్ యాంగిల్ కూడా ఉందని, అదేంటనేది స్క్రీన్ పైనే చూడాలని శ్రీనిధి తెలిపింది.

## చిరు సినిమాలో విలన్ గా కార్తికేయ..?

చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాలో విలన్‌గా యువ హీరో కార్తికేయ నటిస్తున్నాడన్నది టాక్. 'గాడ్ ఫాదర్'లోనూ చిరు ఇలాంటి ప్రయత్నమే చేశాడు. ఆ సినిమాలో సత్యదేవ్ విలన్‌గా నటించాడు. చిరుకి సత్యదేవ్ పెద్ద అభిమాని. కాబట్టి సత్యదేవ్‌కి ఆ రూపంలో ఓ ఫ్యాన్ బోయ్ మూమెంట్ ఇచ్చారు చిరంజీవి. అనిల్ రావిపూడి సినిమా విషయానికొస్తే.. కార్తికేయ కూడా చిరంజీవికి వీరాభిమానే. ఈ విషయం చాలా సందర్భాల్లో చెప్పాడు. ఓ స్టేజ్‌పై చిరు పాటకు ఆయన ముందే స్టెప్పులు వేసి, ఆయన మరింత దగ్గరయ్యాడు. అందుకే చిరు సినిమాలో కార్తికేయ విలన్ అనేసరికి ఇంట్రస్ట్ క్రియేట్ అయింది. ఈ విషయంలో టీమ్ సైలెంట్‌గా ఉంది. 'కార్తికేయ చేస్తున్నాడు' అని ఎక్కడా అనలేదు. 'చేయట్లేదు' అని తెలపలేదు. చిత్రబృందమే ఈ విషయాన్ని కావాలని లీక్ చేసిందేమో అని టాక్ నడుస్తోంది. తమ మనసులో మాటని మీడియాకు లీక్ చేసి, ఆ తరవాత వచ్చే రియాక్షన్ చూసి అప్పుడు నిర్ణయం తీసుకోవడం కొన్ని సినిమాలకు జరుగుతూ ఉంటుంది. అలా ఈ ఆప్షన్‌ని బయటకు తీసుకొచ్చారేమోనని టాక్ నడుస్తోంది. మరోవైపు ఈ చిత్ర బృందం కార్తికేయను సంప్రదించలేదని సమాచారం. ఇంతకు ముందు తమిళంలో అజిత్ సినిమాలో కార్తికేయ నటించి మంచి గుర్తింపు పొందారు. ఆ తర్వాత నాని 'గ్యాంగ్ లీడర్'లోనూ విలన్‌గా నటించారు కార్తికేయ. చిరుతో సినిమాగానీ ఓకే అయితే.. ఇక కార్తికేయ కెరీర్ సెటిలైపోయినట్టే అని టాక్ నడుస్తోంది.



## ఈడీ అధికారులకు మహేశ్ బాబు లేఖ

సాయిసూర్య డెవలపర్స్ కేసులో ఇప్పటికే మహేశ్ బాబుకు ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ మేరకు ఈడీ అధికారులకు మహేశ్ బాబు లేఖ రాశారు. తాను ఈ రోజు విచారణకు హాజరు కాలేనంటూ అందులో తెలిపారు. ఈ నెల 28న విచారఖు రావాలంటూ తెలిపారు. తాను రేపు విచారణకు హాజరు కాలేనని మహేశ్ బాబు తాజాగా లేఖ రాశారు. విచారణ కోసం మరో డేట్ ను ఫిక్స్ చేయాలని కోరారు. కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ లోని సాయి సూర్య డెవలపర్ సంస్థలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో రూ.100 కోట్ల అక్రమ లావాదేవీలు జరిగినట్టు అధికారులు గుర్తించారు. ఈ సంస్థ ఒకే ఫ్లాట్ ను పది మందికి అమ్మారని.. అలా కస్టమర్ల దగ్గరి నుంచి రూ.100 కోట్ల దాకా అక్రమంగా వసూలు చేసినట్టు అధికారులు తెలిపారు. ఈ సంస్థకు మహేశ్ బాబు బ్రాండ్ అంబాసిడర్ గా ఉండి ప్రమోట్ చేశారు. ఇందుకోసం మహేశ్ బాబు రూ.5.9 కోట్లు తీసుకున్నారు. ఇందులో 3.9 కోట్ల రూపాయలను చెక్కు రూపంలో తీసుకొని రెండు కోట్ల రూపాయలను తీసుకున్నారు మహేష్ బాబు. దీంతో మహేశ్ బాబును కూడా విచారణకు రావాలంటూ అధికారులు ఆదేశించారు. మహేశ్ బాబు ప్రమోట్ చేయడంతో వందలాది మంది ఈ సాయిసూర్య డెవలపర్స్ సంస్థలో పెట్టుబడులు పెట్టినట్టు అధికారులు గుర్తించారు. కానీ సంస్థ వ్యవహార శైలిపై అనుమానాలు రావడంతో కొందరు పోలీసులను ఆశ్రయించారు. కానీ అప్పటికే కస్టమర్లు వందల కోట్లు పెట్టుబడులు పెట్టేశారు. పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్టు ఈడీ గుర్తించింది. ఇందులో మహేశ్ పాత్ర ఎంత ఉందనేది విచారణలో తేలిపోనుంది.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330